మానేరు
# జనత ®
తెలుగు దినపత్రిక | ఇది జనం గొంతుక
16.3.2026 సోమవారం Monday | సంపుటి (Volume): 10 సంచిక (Issue) : 326 | పేజీలు : 8 Pages : 8 | వెల : 2 | Published from : Karimnagar

సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..
శుభాకాంక్షలు..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్

## అభిషేక్ క్రేజ్ చూసి మాకు అసూయ వేసేది: సంజు శాంసన్





## దేశంలో ఎన్నికల నగరా

బెంగాల్, తమిళనాడు, కేరళ, అసోం రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరిలో ఎన్నికలు

పలు రాష్ట్రాల్లోని 8 స్థానాలకు ఉప ఎన్నికలు కూడా.. కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూలు విడుదల

బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29న రెండు విడతల్లో.. తమిళనాడులో ఏప్రిల్ 23న ఒకే విడతలో..

అసోం, కేరళ, పుదుచ్చేరిలో ఏప్రిల్ 9న ఒకే విడతలో పోలింగ్

ఆయా రాష్ట్రాల్లో అమల్లోకి ఎన్నికల కోడ్: సీఈసీ

బాధ్యతగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సీఈసీ జ్ఞానేశ్ కుమార్ సూచన



దేశంలో మళ్లీ ఎన్నికల నగరా మోగింది. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ, అస్సాం, పుదుచ్చేరిల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ను కేంద్ర ఎన్నికల సంఘం ఆదివారం విడుదల చేసింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్కు మార్ ఎన్నికల తేదీలు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల కమిషనర్లు సుఖ్ బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషి పాల్గొన్నారు.

## రైతులకు ప్రభుత్వం శుభవార్త

ఈ నెల 22న ఖాతాల్లోకి నేరుగా రైతు భరోసా నిధులు

బటన్ నొక్కి జమ చేయనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

70 లక్షల మంది రైతులకు ఊరట.. రూ.3,590 కోట్లు బదిలీ



02

తెలంగాణ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న రైతు భరోసా పెట్టుబడి సాయం తొలి విడత నిధులను ఈ నెల 22న విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. సిద్దిపేట జిల్లా సర్మెట్టలో నిర్వహించే కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి బటన్ నొక్కి రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి నిధులను నేరుగా జమ చేయనున్నారు.



## నేటి నుంచి అసెంబ్లీ

### హాట్ హాట్‌గా అజెండాలు

ప్రజా సమస్యలతో విపక్షం.. సంక్షేమ పథకాలతో ప్రభుత్వం

### ఉభయ సభల్లో నేడు గవర్నర్ ప్రసంగం

### సమయం: ఉదయం 11.45 గంటలకు



**జనతా న్యూస్, హైదరాబాద్ :** తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నేటినుంచి హాట్హా ప్రారంభం కానున్నాయి. మాజీ సీఎం కేసీఆర్ హాజరవుతారా లేదా అనే ఉత్కంఠతోపాటు, మొయినాబాద్ ఫాంహౌజ్ ఘటన నేపథ్యం, ఆర్టీసి కార్మికుల అసెంబ్లీ ముట్టడి వంటి అంశాలు సమావేశాలను మరింత వేడెక్కించనున్నాయి. అసెంబ్లీ పరిసరాల్లో 144 సెక్షన్ విధించారు. మూడంచెల భద్రతను కట్టుదిట్టం చేయగా, ఈ దఫా కంచెను మరింత పటిష్టం చేశారు. ఈ సమావేశాలు ఉదయం 11:45 గంటలకు ప్రారంభం కానున్నా యి. ఈ సారి అసెంబ్లీకి కొత్త గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా తొలిసారి రావడం విశేషం. గవర్నర్ ప్రసంగంతో ఉభయ సభలు ప్రారంభం కానున్నాయి. పది పనిదినాలపాటు సమావేశాలను నిర్వహించా లనే యోచనలో రేవంత్రెడ్డి ప్రభుత్వం ఉంది. సభప్రాంగణంలో నేడు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. కాగా, శాసనమండలి పాత భవనంలో కొలువుదీరనుంది. తొలిరోజు శాసన సభలో ఉభయ

మిగతా 2 లో

## శాసనసభా సమావేశాల్లో డ్రగ్స్ పరీక్షలు చేసుకుందాం

కేటీఆర్‌కు మహేష్ కుమార్ గౌడ్ సవాల్

## డ్రగ్స్ వ్యవహారంలో నా పేరు లాగితే చట్టపరమైన చర్యలు



రాజకీయ నాయకులంతా నార్కొటిక్ టెస్టులకు సిద్ధం కావాలి

మహేష్ కుమార్ ప్రతిపాదనలను స్వాగతిస్తున్నా...

ఎక్స్ వేదికగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టీకరణ

## సంక్షేమంలో సింహభాగం మైనార్టీలకే

ఇఫ్తార్ విందులో సీఎం రేవంత్‌రెడ్డి



02

## రోహిత్‌రెడ్డికి రిమాండ్



రితేష్ రెడ్డి, నమిత్‌శర్మలకు కూడా.. జైలుకు తరలింపు

మిగతా 8 మందికి స్టేషన్ బెయిల్.. డ్రగ్స్ తెచ్చిన కౌశిక్ రవి

పార్టీ ఏర్పాటు చేసింది రోహిత్ రెడ్డేనని ధ్రువీకరణ

సిమ్లా నుంచి కొకైన్ తెచ్చినట్టు ఈగల్ గుర్తింపు

కాల్పులు జరిపిన గన్ రితేష్‌రెడ్డి పేరిట రిజిస్ట్రేషన్

03

మొయినాబాద్ ఫామ్ హౌజ్ డ్రగ్స్ కేసులో తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డికి కోర్టు రిమాండ్ విధించింది. ఆయనతోపాటు సోదరుడు రితేష్ రెడ్డి, నమితశర్మకు కూడా 14 రోజుల రిమాండ్ విధిస్తూ ఉప్పరపల్లి జడ్జి తీర్పు ఇచ్చారు.




## జగడంలో జలసంధి

అమెరికా, ఇజ్రాయెల్కు నో ఎంట్రీ.. ఇరాన్ స్పష్టీకరణ

యుద్ధ నౌకలు పంపండి మిత్రదేశాలకు ట్రంప్ పిలుపు

బతికి ఉంటే ఇజ్రాయెల్ పీఎంను చంపేస్తాం : ఇరాన్ వార్నింగ్

యుద్ధాన్ని ఆపండి: ఇరాన్.. లొంగిపోతేనే ఆపుతాం: ట్రంప్



## కాఫీ అంటే పడి చస్తాను

ఇజ్రాయెల్ ప్రధాని కొత్త వీడియో

04

కాఫీ తాగుతూ మరణ పుకార్లకు నెతన్యాహూ చెక్

మానేరు జనత
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక
www.epaperjanathadaily.in
సోమవారం 16 మార్చి 2026




# సంక్షేమంలో సింహభాగం మైనార్టీలకే

## ఇఫ్తార్ విందులో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ :** మత సామరస్యతకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ఆ దిశలో సోదర భావంతో హిందూ, ముస్లిం, సిక్కు, క్రిస్టియన్ అందరం కలిసి మెలిసి ఉందామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. నేను మీ సోదరుడినని, ప్రభుత్వానికి మీ ఆశీస్సులు కావాల ని కోరారు. రంజాన్ ఉపవాస మాసం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం ఎల్బీ స్టేడియంలో దావత్ –ఈ–ఇఫ్తార్ కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రంజాన్ కేవలం పండుగ కాదు.. ఆత్మ శుద్ధి చేసుకునే సమయం.. పవిత్రమాసమని, ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం తరపున ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినందుకు సంతోషంగా ఉందన్నారు. హైదరాబాద్ నుంచే గాక రాష్ట్రం నలుమూలల నుంచి ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు పెద్ద సంఖ్యలో మైనారిటీ సోదరులు వచ్చారని, అందుకే ఈ కార్యక్రమంలో భాగస్వామిని కావడం అత్యంత ఆనందదాయకమన్నారు. నెలరోజుల దీక్షలో మహమ్మద్ ప్రవక్త ప్రబోధించిన విధంగా రోజుకు 5 సార్లు ఆత్మశుద్ధితో నమాజ్ చేసి ఇతరులతో సత్సంబంధాలు నెలకొల్పేందుకుకృషి చేస్తారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ముస్లింలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఇక్కడే క్రికెట్ ఆడిన మహ్మద్ అజారుద్దీన్కు మంత్రి పదవి ఇచ్చామని, వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో మంత్రిగా పని చేసిన సీనియర్ నేత మహ్మద్ ఆలీ షబ్బీర్కి ముఖ్య సలహాదారు పదవి ఇచ్చామని, 8 మంది మైనారిటీ నేతలకు కార్పొరేషన్ పదవులు ఇచ్చామని చెప్పారు. అదే విధంగా ప్రపంచ క్రికెట్లో సత్తా చాటిన క్రికెటర్ సిరాజుద్దీను డీఎస్పీ ఉదోగ్యం, బాక్సర్ నిఖత్ జరీను కూడా డీఎస్పీ ఉద్యోగంతో పాటు రూ. 2 కోట్ల రూపాయలు ఇచ్చి ప్రోత్సహించామని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమాల్లో మైనార్టీలకు సింహ భాగం కేటాయిస్తున్నామని, ఇంటి గ్రేటెడ్ హాస్టళ్లలో మైనారిటీ పిల్లలకు అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. వైఎస్ హాయాంలో ముస్లింలకు 4శాతం రిజర్వేషన్లు కల్పించామని. అందులో షబ్బీర్ అలీకృషి ఉందన్నారు. రిజర్వేషన్ల వల్ల అనేక మంది ముస్లిం మైనారిటీలకు ఉద్యోగాలు వచ్చాయని పేర్కొన్నారు. ప్రపంచంలోని పరిస్థితులు అందరికీ తెలిసిందేనని, మన దేశం, ప్రపంచం బాగుండాలని దువా చేయాలని పిలుపునిచ్చారు. అదే విధంగా రాష్ట్రం కోసం ప్రార్థించాలని, దేశంలో ఆదర్శ రాష్ట్రంగా మారేందుకు అల్లాను ప్రార్థించాలని సూచించారు. అందరం కలిసి మెలిసి రాష్ట్రాన్ని దేశాన్ని ముందుకు తీసుకుపోవాలని, తెలంగాణ దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా మారేందుకు సహకరించాలని కోరారు. అదే విధంగా మతాల మధ్య చిచ్చుపెట్టేందుకు కొందరు ప్రయత్నాలు చేస్తున్నారని వారి విషయంలో అప్రమత్తంగా ఉండాలని, మనందరం కలిసి మెలసి తెలంగాణను ముందుకు తీసుకువెళదామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. సీఎం తెలుగు, ఉర్దూలో మాట్లాడి తన ప్రసంగాన్ని ముగించారు. ఈ కార్యక్రమానికి మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజారు–ద్దీన్ అధ్యక్షత వహించారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రవాణా. బీసీ సంక్షేమ శాఖ మంత్రి చిన్నం ప్రభాకర్, టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఎంపీలు ఆపదుద్దీన్ ఓవైన్, అనిల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ అలీషన్నీర్ హెచ్చార్ వేణుగోపాల్, తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ గురుకుల సొసైటీ వైస్ చైర్మన్ సహిం ఖురేషీ, మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ బబ్బుల్నాక్ ర్వాల్, ఎక్స్ బోర్డు చైర్మన్ సయ్యది. అబ్బుతుల్లా హుస్సేన్, మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి షఫీఉల్లా, క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పోరేషన్ ఎండీ పదిత, ముస్లిం మతపెద్దలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కాంగ్రెస్ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ ఇస్లార్ విందులో పాల్గొన్నారు.

# బడ్జెట్ సమావేశాలకు రండి

## గవర్నర్ శివప్రతాప్ శుక్లాకు డిప్యూటీ సీఎం భట్టి ఆహ్వానం

**హైదరాబాద్ :** రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో ఉభయ సభలనుద్దేశించి ప్రసంగించేందు కురావాలని కోరుతూ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాని డిప్యూటీ సీఎం భట్టి ఆహ్వానించారు. ఈ మేరకు ఆదివారం లోక్భవన్లో ఆయనను ప్రత్యేకంగా కలిసి రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆహ్వానించారు. ఈ సందర్భంగా గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. మర్యాదపూర్వక భేటీలో ఉప ముఖ్యమంత్రితో పాటు ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఫైనాన్స్–ప్లానింగ్ సెక్రటరీ గౌరవ్ ఉప్పల్, ఆర్థిక శాఖ కార్యదర్శి సిక్తా పట్నాయక్ తదితరులున్నారు.

# రైతులకు ప్రభుత్వం శుభవార్త

## ఈ నెల 22న ఖాతాల్లోకి నేరుగా రైతు భరోసా నిధులు

## సిద్దిపేట జిల్లా నర్మెట్టాలో బటన్ నొక్కి జమ చేయనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి


## 70 లక్షల మంది రైతులకు ఊరట.. రూ.3,590 కోట్లు బదిలీ

**హైదరాబాద్ :** తెలంగాణ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న రైతు భరోసా పెట్టుబడి సాయం తొలి విడత నిధులను ఈ నెల 22న విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. సిద్ధిపేట జిల్లా సర్మెట్టలో నిర్వహించే కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి బటన్ నొక్కి రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి నిధులను నేరుగా జమ చేయనున్నారు. ఈ నిర్ణయం రాష్ట్రంలోని లక్షలాది మంది అన్నదాతలకు ఆర్థికంగా పెద్ద ఊరట కలిగించనుంది. రైతులకు పెట్టుబడి సాయం త్వరగా అందేలా దశలవారీగా నిధులు విడుదల చేయాలని ప్రభుత్వం ప్రణాళిక రూపొందిం చింది. మొదటి విడతలో సుమారు 70 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి రూ.3,500 కోట్లను జమ చేయనున్నారు. ఒక ఎకరం వరకు భూమి కలిగిన రైతులకు ఈ విడతలో రైతు భరోసా విధులు అందనున్నాయి. రైతుల ఖాతాల్లోకి నిధులు నేరుగా చేరేలా అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు అధికారులు తెలిపారు. మొదటి విడత విడుదలైన 20 రోజుల తర్వాత రెండో విడత నిధులను విడుదల చేయనున్నారు. ఈ దశలో సుమారు రూ.2,650 కోట్లను రైతుల ఖాతాల్లోకి బదిలీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించి నిధుల తుమ్మల నాగేశ్వరరావు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి విడుదలపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అలాగే ఏప్రిల్ నెలాఖరులోగా మూడో విడత నిధులను కూడా విడుదల చేసి ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. మొత్తం 3 విడతల్లో కలిపి దాదాపు రూ.9,000 కోట్ల రైతు భరోసా నిధులు రాష్ట్రవ్యాప్తంగా రైతుల ఖాతాల్లోకి చేరనున్నాయి.

# నేటి నుంచి అసెంబ్లీ

మొదటి పేజీ తరువాయి

సభలు సమావేశం కానుండగా, ఆ తర్వాత కౌన్సిల్ అసెంబ్లీ ప్రాంగణంలోని ఓల్డ్ బిల్డింగ్లో సమావేశాలను జరుపుకో నుంది. ఇక తాజా అసెంబ్లీ సమావేశాల్లో పలు కీలక అంశా లను చర్చించడానికి తెలంగాణ సర్కార్ సిద్ధమైంది. అంతే స్థాయిలో ప్రజా సమస్యలు, హైడ్రా, మూసీ పునరుజ్జీవం, పేదల ఇండ్ల కూల్చివేతలపై బీఆర్ఎస్ సమాయత్తమవు తోంది. ప్రభుత్వ విపక్షాల నడుమ పొలిటికల్ వార్కు శాసన సభ వేదిక కానున్నది. స్థానిక ఎన్నికల్లో సత్తా చాటిన అధి కార పక్షం రెట్టించిన ఉత్సాహంతో వ్యూహాత్మకంగా సభలో ప్రజలకు చేసిన అభివృద్ధిని, ఫ్యూచర్సిటీ, మూసీ పునరుజ్జీ వం, ఇతర ప్రాధాన్యతా కార్యక్రమాలను వెల్లడించనుంది. ఈ సమావేశాల్లో ప్రధానంగా గిగ్ వర్కర్ల కొత్త చట్టం ప్రవేశపెట్టనున్నారు. గిగ్ వర్కర్ల హక్కుల పరిరక్షణ కోసం కొత్తచట్టానికి మద్దతుపై చర్చించనున్నారు. మరో కీలకమైన అంశంగా విద్యా విధానంపై ప్రభుత్వం పాలసీ ప్రకటి చనుంది. విద్యారంగంలో కొత్త విధానాల అమలు, మార్పు లు, బడ్జెట్ కేటాయింపులపై చర్చ జరపనుంది. ఇక సోషల్ మీడియా కట్టడికి కూడా సమావేశాలను వేదికగా చేసుకో నుంది. ఫేక్ న్యూస్, హార్మ్ కంటెంట్ నియంత్రణపై చట్టపర మైనచర్చ జరగనుంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తు న్న మూసీ నది ప్రక్షాళనపై లఘు చర్చ జరగనుంది. అదేవి ధంగా ఏపీ, తెలంగాణల నడుమ తీరని సమస్యగా మారిన నదీ జలాల అంశంపై చర్చ జరగను న్నట్లు తెలిసింది. గత ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వ రం ప్రాజెక్టు, దీని వినియోగం, మరమ్మత్తులపై, ఈ ప్రాజెక్ట్ పనులపై చర్చించనున్నారు. ఈ సమావేశాల్లో ఆవిష్కర ణలు, చట్టాలపై చర్చలు, పౌర సంక్షేమానికి సంబంధించి నిర్ణయాలను తీసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది.



### పోలీస్ శాఖ సహకరించాలి

'శాసనసభ, శాసనమండలి సమావేశాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా జరగడానికి పోలీసు శాఖ తరుపున చర్యలు తీసుకోవాలి'. సభ జరుగుతున్న సమయం లో ధర్నాలు. ఆందోళనలు జరగకుండా ముందస్తుగానే సమాచారం అందుకుని అడ్డుకోవాలి, తద్వారా సమా వేశాలు సజావుగా జరుగుతాయి' అని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.

### ఛలో అసెంబ్లీ కార్యక్రమాలు జరగకుండా చూడండి

'ఈసారి నుండి కౌన్సిల్, అసెంబ్లీ సమావేశాలు ఒకే ప్రదేశంలో జరుగుతున్నాయి. కాబట్టి అదనపు ఏర్పాటు ఉండాలి. తెలంగాణ రాష్ట్ర శాసన మండలి సమావేశాలు విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా పని చేయాలి. అవసరమైన నోడల్ అధికారులను, లైజనింగ్ ఆఫీసర్లను నియమించాలి' అని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు.

'పెండింగ్లో ఉన్న ప్రశ్నలకు వెంటనే సమాధానాలు పంపించాలి. తెలంగాణ పోలీసు దేశంలోనే సమర్ధవంత మైనది, మంచి పేరు ఉన్నది. మీ ఆధ్వర్యంలో శాసనమం డలి సమావేశాలు సజావుగా జరిగే విధంగా సహకరిం చాలి. ఈ సమావేశాల్లో ధర్నాలకు ఎక్కువగా పిలుపునిచ్చే అవకాశాలు ఉన్నాయి' అని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. సమావేశాలకు హాజరయ్యే మంత్రులు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. మొదటి రోజు గవర్నర్, ముఖ్యమంత్రి చేతుల మీదుగా శాసనసభ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ జరుగుతుంది కాబట్టి అందుకనుగుణంగా ఏర్పాట్లు చేయాలి అని అన్నారు.

### ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం

#### శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ...సభలు సజావుగా జరగడానికి ప్రభుత్వం నుంచి అవసరమైన పూర్తి సహాయ, సహకారాన్ని అందిస్తాం. కోఆర్డినేషన్ కోసం ప్రతి శాఖ నుండి ఒక ప్రత్యేక అధికారిని నియమిస్తాం' అని అన్నారు.

# శాసనసభా సమావేశాల్లో డ్రగ్స్ పరీక్షలు చేసుకుందాం

## కేటీఆర్కు మహేష్ కుమార్ గౌడ్ సవాల్



**హైదరాబాద్ :** సోమవారం నుంచి ప్రారం భం కానున్న శాసనసభ సమావేశాల్లో డ్రగ్స్ పరీక్షలు చేసుకునేందుకు సిద్ధం కావాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్కుమార్ గౌడ్ సవాల్ చేశారు. తాండూరు మాజీ ఎమ్మెల్యే, వీఆర్ఎస్ నేత పైలెట్ రోహిత్ రెడ్డి డ్రగ్స్ పట్టుబడిన వ్యవహారంపై సమాధానం చెప్పాలని కేటీఆర్ను డిమాండ్ చేశారు. ఆదివారం ప్రకాశం హాల్లో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ పదవీ బాధ్యతలు స్వీకరిం చిన కార్యక్రమంలో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ నేతలకు డ్రగ్స్ సంబంధాలు ఉన్నాయని మొయినాబాద్ ఘటనతో తేలిపోయిందని, ఈ విషయం లో ఆ పార్టీ నేతలు మరి కొందరికి కూడా సంబంధాలు ఉన్నాయనే అనుమానాలు వస్తున్నాయని ఈ విషయాన్ని నిగ్గు తేల్చాల్సిన అవసరం ఉందన్నారు. ఎవరు డ్రగ్స్ తీసుకుంటున్నారో తేల్చేందుకు శాసనసభ సమావేశాల్లో డ్రగ్స్ పరీక్షలు చేసుకుందామని కేటీఆర్ కు సవాల్ చేశారు. మీరు రండి... మేమూ వస్తాం.. డ్రగ్స్ పరీక్షలకు శాంపిల్స్ ఇద్దామని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రోహిత్రెడ్డితో పాటు టీడీపీ ఎంపి పుట్టా మహేష్ యాదవ్ తో పాటు పెద్ద సంఖ్యలో నేతలు పటుబడ్డారని. ఇది సభ్య సమాజం సిగ్గుతో తలదించుకునే వ్యవహారమని మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు.

# డ్రగ్స్ వ్యవహారంలో నా పేరు లాగితే చట్టపరమైన చర్యలు

## రాజకీయ నాయకులంతా నార్కొటిక్ టెస్టులకు సిద్ధం కావాలి

## మహేష్ కుమార్ ప్రతిపాదనలను స్వాగతిస్తున్నా...

## ఎక్స్ వేదికగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టీకరణ



హైదరాబాద్ : డగ్స్ కేసులో తనపేరు లాగితే చట్టపరమైన చర్యలు తప్పవని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు హెచ్చరించారు. ఉద్దేశపూర్వకంగా ఈ వ్యవహారంలో తనపేరును ప్రస్తావిస్తే ఇక ఊరుకునే ప్రసక్తే లేదని చెప్పారు. రాజకీయ నాయకులంతా నార్కొటిక్ టెస్టుకు సిద్ధం కావాలని చెప్పారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా డ్రగ్స్ మనుషులను రాక్షసులుగా మారుస్తుందని పేర్కొన్నారు. తనపై ఆరోపించి రాజకీయ లబ్ధి పొందాలను కునే వారు ముందుగా డ్రగ్స్ టెస్ట్ చేయించుకోవాలని డిమాండ్ చేశారు. కొంత మంది బాధ్యతాయ–ంతమైన స్థానాల్లో ఉంటూ మాదక ద్రవ్యాలకు అలవాటు పడటం దురదృష్టకరమని పేర్కొన్నారు. డ్రగ్స్, ఇతర మాదక ద్రవ్యాలకు తాను పూర్తిగా వ్యతిరేకమని స్పష్టం చేశారు. డ్రగ్స్ వినియోగాన్ని చీఆర్ఎస్ కూడా తీవ్రంగా ఖండిస్తుం దని కేటీఆర్ తెలిపారు. ఎవరైనా డ్రగ్స్ వినియోగించినా, అక్రమంగా విక్రయించినా, వారికి ఎలాంటి రాజకీయ పలుకుబడి ఉన్నప్పటికీ వారిని చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని సూచించారు. డ్రగ్స్ కేసును రాజకీయంగా ఉపయోగిస్తూ బీఆర్ఎస్ పార్టీని లాగడం అత్యంత దారుణమైన రాజకీయం అని మండిపడ్డారు. తాను ఎప్పుడైనా డ్రగ్స్ టెస్టు సిద్ధంగా ఉన్నానని కేటీలో పునరుద్ఘా టించారు. అలాగే అన్ని రాజకీయ పార్టీల నాయకులు డ్రగ్స్ టెస్ట్ చేయించుకోవాలని మహేశ్ కుమార్ గౌడ్ చేసిన ప్రతిపాదనను స్వాగతిస్తున్నానని తెలిపారు.

# మహా నగరంలో భారీ చోరీ

## రూ.2 కోట్ల విలువైన వజ్రాభరణాలు అపహరణ

## పని మనుషులుగా చేరి పక్కా ప్రణాళికతో దోపిడీ

## జూబ్లీహిల్స్ రోడ్ నెం.25లో ఘటన

## అర్ధరాత్రి లాకర్లు పగలగొట్టిన నేపాలీ దంపతులు

**హైదరాబాద్ :** రాజధాని నగరంలోని అత్యంత సంపన్న ప్రాంతమైన జూబ్లీహిల్స్లో మరో భారీ చోరీ కలకలం రేపింది. ఇంట్లో పని మనుషులుగా చేరి, నమ్మించి, యజమానులు ఊరు వెళ్ళటం తో అన్నం పెట్టిన ఇంటిలో 2 కోట్ల రూపాయల ఆభరణాలను భారీ చోరీకి పాల్పడిన ఘటన జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. నమ్మకంగా ఇంట్లో పనికి చేరిన నేపాల్కు చెందిన దంపతులు, యజమాని లేని సమయం చూసి సుమా రు విలువైన వజ్రాభరణాలతో ఉడాయించారు. వివరాల్లోకి వెళితే.. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 25లోని అనిరుధ్ రెడ్డి అనే వ్యక్తి నివాసంలో 45 రోజుల క్రితమే నేపాల్కు చెందిన ఒక దంపతులు పని మనుషులుగా చేరారు. వీరిపై నమ్మకంతో యజమాని కుటుంబం ఇంటి బాధ్యతలను వారికి అప్పగించింది. శనివారం రాత్రి అంతా పడుకున్న తర్వాత అదే అదనుగా భావించిన దంపతులు ఇంట్లోని లాకర్లను పగులగొట్టారు. అందులో ఉన్న విలువైన వజ్రాల హారాలు, బంగారు ఆభరణాలు, రోలెక్స్ వాచీలు మరియు నగదును దోచుకుని పారిపోయారు. ఆదివారం ఉదయం యజమాని లాకర్లు తెరిచి ఉండటం, పని మనుషులు కనిపించకపోవడంతో షాక్ కు గురయ్యారు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన జూబ్లీహిల్స్ పోలీసులు.. ఇంటి పరిసరాల్లో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్–25 లోని ప్లాట్ నెం.305 లో పింగళి అనిరుద్ రెడ్డి అనే వ్యాపారి, భార్య దీపికారెడ్డితో కలిసి ఉంటున్నాడు. నగరంలోని పేరు మోసిన హోటల్ యజమాని కుమార్తె అయిన దీపికారెడ్డి దంపతులు శుక్రవారం మధ్యాహ్నం ఇంటికి తాళా లు వేసి విమానంలో ఊటీకి వెళ్లారు. 45 రోజుల క్రితమే ఈ ఇంట్లో నేపాల్కు చెందిన మహేష్, షాయి (30), అప్ప(25) దంపతులు పనిమనుషులుగా చేరారు. యజమాని వద్దనమ్మకంగా పనిచేస్తున్నట్లు నటించారు. పక్కా ప యథకంతో ఇంట్లో చేరిన నేపాలీ దంపతులు అవకాశం కోసం ఎదురు చూశారు. నాలుగైదు రోజుల నుంచి ఇంట్లోకి ఎలా వెళ్లాలి.. నగలు, నగదు ఎక్కడ భద్రపరిచారు.. వంటి వాటి పై రెక్కీ నిర్వహించారు.

### రాత్రంతా అల్మారా, లాకర్లను పగులకొడుతూ...

యజమానులు అనిరుద్ రెడ్డి, దీపికారెడ్డి ఊటికి వెళ్ల డంతో శుక్రవారం రాత్రి 12.30 గంటల సమయంలో కత్తులు, కటార్లు, రాడ్లసహాయంతో నేపాలీ దంపతులు ప్రధాన ద్వారం తాళం పగులగొట్టారు. బెడ్రూమ్లోకి వెళ్లి అల్మారాను, లాకర్లను శనివారం తెల్లవారుజామున 4.30 గంటల వరకు పగులగొట్టారు. 8 డైమండ్ నెక్లెస్లు, 10 రోలెక్స్ వాచీలు, బం గారు నగను బ్యాగ్లో సర్దుకుని ఉడాయించారు. ఉదయం ఇంటికి వచ్చిన డ్రైవర్ గమనించి యజమానికి సమాచారం ఇచ్చాడు. అనంతరం పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించారు. వేలిముద్రలు తీసుకున్నారు. ఈ దం పతులను పనిలో కుదిర్చిన పాత పనిమనుషులు హరత్సింగ్, రీమాసింగ్ల కోసం గాలిస్తున్నారు. అక్కడ ఉన్న సీసీకెమెరాల పుటేజీలను పరిశీలిస్తున్నారు. బాధితులు పేరు మోసిన కుటుంబానికి చెందినది కావడంతో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. శనివారం సాయంత్రం నేపాల్ సరిహద్దులకు ముంబై, బిహార్లకు పోలీసు బృందాలు చేరుకుని నిఘా పెట్టాయి. 8 డైమండ్ నెక్లెస్లు, బంగారు ఆభరణాలు, 10 రోలెక్స్ వాచీలు ధర దాదాపు 2 కోట్ల వరకు ఉండొచ్చని పోలీసులు తెలిపారు. గాలింపు చర్యలు చేపట్టారు.

# ప్రభుత్వ హామీలపై నిలదీస్తాం

## రాష్ట్రంలో నిజమైన ప్రధాన ప్రతిపక్ష పాత్ర మాదే

## బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**హైదరాబాద్ :** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధి కారంలోకి వచ్చిన రెండున్నరేళ్లుగా రాజకీయ సమీకరణల లో తీవ్ర పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాషాయం జెండాను ఎగురవే యాలనే ఏకైక లక్ష్యంతో బీజేపీ ప్రత్యేక కార్యచరణ చేపడుతోంది. ఈ రెండేళ్ల కాలంలో ప్రజా సమస్యలపై బీజేపీ అనేక కార్యక్ర మాలు నిర్వహించి ప్రజలకు చేరువ కావడానికి ప్రయత్నిస్తోంది. ఒక వైపు అసెంబ్లీ లోనూ, మరో వైపు మండలిలోనూ ప్రజా సమస్యలను ప్రధాన ఎజెండాగా ఎంచుకుని ప్రజలను ఆలోచిం పజేసేందుకు భారతీయ జనతా పార్టీ ప్రత్యేక చర్యలు చేపడుతోంది. గత అసెంబ్లీ సమావేశాల్లోనూ హిల్ట్ భూములు, రిటైర్డ్ ఉద్యోగులకు చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలు, కృష్ణా జలాలకు సంబంధించిన ప్రాజెక్టులతో పాటు ఇతర ప్రజా సమస్యలపై బీజేపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రభుత్వాన్ని నిలదీశారు. నేటి నుంచి దాదాపు 15 రోజుల పాటు జరగనున్న ఎనిమిదవ శాసనసభసమావేశాలు, ఇరవై ఆరో శాసనమండలి సమావేశాలలోనూ అదే ఒరవడిలో ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేందుకు బీజేపీ ప్రత్యేక వ్యూహాన్ని ఎంచుకున్నట్టుగా తెలుస్తోంది.

### ప్రజా సమస్యలే ఎజెండాగా...

రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తన్న ప్రజా వ్యతిరేక విధానాలు, ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలపై ప్రజల తరుపున బీజేపీ తమ గళాన్ని ఎత్తుకుంటుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. అసెంబ్లీలోనూ, ప్రజల్లోనూ ఆందోళన కార్యక్రమాలను చేపడుతూ నిరంతరం ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసురావడంతో పాటు సమస్యల పరిష్కారానికి కాషాయ దళం కృషి చేస్తోంది. ఇతర పక్షాలు పట్టించుకోని సమస్యలను లేవనెత్తుతూ ప్రభుత్వాన్ని దోషిగా నిలబెట్టే ప్రయత్నంలో ప్రజల్లో నిరంతరం చర్చనీయాంశంగా మారుతోంది. ఈ క్రమంలో హిల్ట్ భూములపై బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, రిటైర్డ్ ఉద్యోగులకు ప్రభుత్వం చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలపై కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణా రెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ సమస్యలపై డిప్యూటీ ఫ్లోర్ మీడర్ పాయల్ శంకర్ తదితరులు అసెంబ్లీలో చర్చకు పట్టుబట్టారు. సోమవారం నుంచి జరగనున్న అసెంబ్లీ సమావేశంలో మూడు కార్పొరేషన్ల విభజనకు కారణాలు, మూసీపునర్జీవం ప్రాజెక్టులో భాగంగా బాధితుల ఇండ్ల కూల్చివేత నిర్ణయానికి వ్యతిరేకంగా, గాంధీ సరోవర్, రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు, ఫసల్ బీమా పథకాన్ని రాష్ట్రంలోనూ అమలు చేయాలని, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలు, గ్రామీణ ప్రాంతంలో దెబ్బతిన్న రహదారులు, నిరుద్యోగుల సమస్యలు, ఎస్సీ, ఎస్టీలకు ప్రతి ఏడాది సబ్సిడీ పథకాల ద్వారా అందే రుణాలు తదితర అంశాలను చర్చించే అవకాశాలు ఉన్నాయి. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించాల్సిన పార్టీ అసెంబ్లీ సమావేశంలో ప్రజాసమస్యలపై మాట్లాడేందుకు భయపడుతు న్నారు. అసెంబ్లీ సమావేశాల నుంచి బయటకు వెళ్లేందుకే అత్యధిక ఆసక్తి చూపుతున్నట్టుగా పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. అధికార కాంగ్రెస్తో పాటు ప్రధాన ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్లు ఒకే మాటగా ఉంటూ ప్రజా సమస్యలను పక్కదారి పట్టించేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఈ సమయంలో ప్రజల తరుపున ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించే బాధ్యత మాపైనే ఉంది. అందుకే అసెంబ్లీలో నిరంతరం వివిధ వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న ఏ ఒక్క సమస్యను కూడా వదిలి పెట్టకుండా ప్రజల గొంతుగా, ప్రజల వాణిని విన్పించే ప్రయత్నం చేస్తున్నాం. ఈ సమావేశాలలోనూ ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రజల తరుపున అదే ఒరవడిలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాం.

# బీజేఎల్పీ సమావేశానికి ఎమ్మెల్యేలు డుమ్మా

### అసహనం వ్యక్తం చేసిన రాంచందర్రావు

**హైదరాబాద్ :** అసెంబ్లీ సమావేశాలు సోమ వారం నుంచి జరగనున్న నేపథ్యంలో ఆదివారం రాత్రి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన బీజేఎల్పీ సమావేశానికి ఆ పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు డుమ్మా కొట్టారు. రాష్ట్రంలో బీజేపీ పార్టీకి ఉన్న ఎనిమిది మంది ఎమ్మెల్యేలలో హైదరాబాద్ నగరానికి చెందిన గోషామహాల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఆ పార్టీ నుంచి సస్పెన్షన్కు గురై పార్టీకి దూరంగా ఉ ంటున్నారు. ఈనేపథ్యంలో హైదరాబాద్ నగరం నుంచి ప్రస్తుతం బీజేపీకి ప్రాతినిధ్యం లేకుండా పోయింది. ఈ క్రమంలో రూరల్ ప్రాంతం నుంచి ఎన్నికైన ఏడుగురు ఎమ్మెల్యేలే హైదరాబాద్ నగర సమస్యలపై కూడా అసెంబ్లీలో ప్రస్తావించాల్సి ఉంది. ఆదివారం రాత్రి నిర్వహించిన శాసనసభా పక్షసమావేశానికి బీజేఎల్పీనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుతో పాటు ఆ పార్టీ సంస్థాగత కార్యదర్శి చంద్రశేఖర్ తివారి హాజరై అసెంబ్లీలో ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు వ్యవహారించాల్సిన పద్ధతులపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశానికి బీజేఎల్ పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి. ఎమ్మెల్యేలు వెంకట రమణారెడ్డి, రాకేష్ రెడ్డి, డస్పిల్ సూర్యనారా యణ గుప్తా, ఎమ్మెల్సీలు ఎడిఎస్ రెడి. అంజిరెడ్డి, మల్కాకొమరయ్యలు హాజరుకాగా, బీజేఎల్పీ ఉపనేత పాయల్ శంకర్, రామారావు పటేల్, పాల్వాయి హరిష్ బాబులు డుమ్మా కొట్టడం విశేషం. ఎల్పి సమావేశంపై ముందస్తు సమాచారం ఉన్నప్పటికీ, ముగ్గురు ఎమ్మెల్యేలు డుమ్మా కొట్టడంపై పార్టీ అధ్యక్షుడు రాంచందర్ రావు, సంసాగత కార్యదర్శి చంద్రశేఖర్ తివారీలు డుమ్మా కొట్టిన ఎమ్మెల్యేలపై అసహనం వ్యక్తం చేసినట్లుగా తెలుస్తోంది.

# రోహిత్‌రెడ్డికి రిమాండ్

**రితేష్ రెడ్డి, నమిత్‌శర్మలకు కూడా.. జైలుకు తరలింపు**

**మిగతా 8 మందికి స్టేషన్ బెయిల్**

**డ్రగ్స్ తెచ్చిన కౌశిక్ రవి**

**పార్టీ ఏర్పాటు చేసింది రోహిత్ రెడ్డేనని ధ్రువీకరణ**

**సిమ్లా నుంచి కొకైన్ తెచ్చినట్టు ఈగల్ గుర్తింపు**

**కాల్పులు జరిపిన గన్ రితేష్‌రెడ్డి పేరిట రిజిస్ట్రేషన్**



**హైదరాబాద్ :** మొయినాబాద్ ఫామ్ హౌజ్ డ్రగ్స్ కేసులో తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డికి కోర్టు రిమాండ్ విధించింది. ఆయనతోపాటు సోదరుడు రితేష్ రెడ్డి, నమితశర్మకు కూడా 14 రోజుల రిమాండ్ విధిస్తూ ఉప్పరపల్లి జడ్జి తీర్పు ఇచ్చారు. దాంతో ఈ ముగ్గురిని పోలీసులు చంచల్ గూడ కేంద్రకారాగారానికి తరలించారు. కాగా మాదక ద్రవ్యాల కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మిగిలిన 8 మందికి స్టేషన్ బెయిల్ లభించింది. వీరిలో ఏలూరు టీడీపీ ఏపీ ఎంపీ పుట్టా మహేశ్ కుమార్, కౌషిక్ రవి, అర్జునెడ్డి, నల్లపనేని విజయకృష్ణ, శ్రవణ్ కుమార్, రమేశ్, శరత్ కుమార్. ప్రియాంకలకు బెయిల్ ఇచ్చారు. వీరికి నోటీసులిచ్చి విడుదల చేశారు. మొయినాబాద్ ఫాంహౌస్ డ్రగ్స్ పార్టీ ఉదంతం ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో పెను దుమారం రేపుతోంది. పట్టుబడిన ప్రముఖుల వ్యవహారంపై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ ఘటనలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ పేరు ప్రముఖంగా వినిపించడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్గా మారింది. అజీజ్న గర్లోని తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్ శనివారం రాత్రి ఒక హై-ప్రొఫైల్ డ్రగ్స్ పార్టీకి వేదికైంది. పక్కా సమాచారం తో ఈగల్ టీమ్, ఎస్ఓటీ పోలీసులు దాడులు జరిపారు. వీరి దాడుల్లో కొకైన్ పట్టు బడటమే కాకుండా, పార్టీ జరుగుతున్న సమయంలో గాల్లోకి మూడు రౌండ్లు కాల్పులు జరగడం పరిస్థితి తీవ్రతక అద్దం పడుతోంది. ప్రాథమిక విచారణలో భాగంగా నిర్వహించిన డ్రగ్స్ పరీక్షల్లో ఆరుగురికి పాజిటివ్ వచ్చి నట్లు నిర్ధారణ అయింది. బెంగళూరుకు చెందిన డ్రగ్ పెడ్లర్ కౌశిక్ రవిని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. ఈ నెట్వర్క్ వెనుక ఉన్న లోతైన మూలాల గురించి అన్వేషిసు న్నారు. పోలీసులు రావడాన్ని గమనించిన ఢిల్లీకి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి నమిద్ మిశ్రా, రోహిత్రెడ్డి సోద రుడు రితేష్ రెడ్డి.. గాలిలోకి నాలుగురౌండ్ల కాల్పులు జరిపి భయపెట్టేందుకు ప్రయత్నించారు. అయితే, పోలీసులు అప్రమత్తమై ఫామ్ హౌస్ ను చుట్టుముట్టి లోన ఉన్నవారిని బయటకు వెళ్లకుండా చూశారు. కాల్పులు జరిపిన తుపాకీతోపాటు బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ తుపాకీ రితేష్రెడ్డి పేరిట ఉన్నట్లు తెలుస్తోంది. ఫామ్ హౌస్లో పట్టుబడిన వారిలో రోహిత్రెడ్డితో పాటు ఆరుగు రికీ డ్రగ్ పాజిటివ్ వచ్చినట్లు ఈగల్ ఎస్పీ గిరిధర్ ఆది వారం వెల్లడించారు. ఏలూరి ఎంపీకి తొలుత నిర్వహించిన ర్యాపిడ్ టెస్టో నెగిటివ్ వచ్చిందని, అనంతరం నిర్వహిం చిన బ్లడ్ టెస్టులో పాటిజివ్ వచ్చిందని తెలిపారు. సిమ్లా నుంచి కొకైన్ తీసుకువచ్చినట్లు గుర్తించామని గిరిధర్ వెల్లడించారు. డ్రగ్స్ వాడకంపై కఠిన చర్యలు తీసుకుంటా మని ఎంపీ అయినా, ఎమ్మెల్యే అయినా డ్రగ్స్ తీసుకుంటే చర్యలు తప్పవన్నారు. కాగా, మొయినాబాద్ ఎస్ఐ నజీముద్దీన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐఆర్ నమోదు చేశారు. మె-ంత్తం 11 మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మెయినాబాద్ పోలీసులు తెలిపారు. తుపాకుల మోతపై పూర్తిస్థాయి లో విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలిచ్చింది.

### టీడీపీ ఎంపీ పుట్టా మహేష్‌కు బెయిల్

సోమవారం నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమా వేశాలు ఉన్న నేపథ్యంలో ఎంపీపుటా మహేష్ కుమార్ యాదవ్కు స్టేషన్ బెయిల్ మంజూరైంది. ప్రియాంక రెడ్డికి కూడా బెయిల్ వచ్చింది. ఇలాఉండగా, రాజస్తాన్కు చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే సైతం ఉన్నారనే ప్రచారం జరుగుతోంది. ఈ కేసు నుంచి తమ వారిని తప్పించేందుకు ఆయా పార్టీల పెద్దలు అధికారులపై ప్రెజర్ చేస్తున్నారని, ఏకంగా ఢిల్లీ నుంచి కూడా ఫోన్లు చేయిస్తున్నట్లు ప్రత్యర్థులు ఆరోపించడంతో ఈ కేసు ఇప్పుడు ఉత్కంఠ రేపుతోంది.

### రోహిత్ రెడ్డి ఫామ్స్ సీజ్!

తాజా పరిణామం నేపథ్యంలో పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలో ఎమ్మెల్యేల కొనుగోలు డీల్ కూడా ఇదే ఫామ్ హౌస్లోనే జరిగాయి. ఈ నేపథ్యంలో ఈ ఫామ్ హౌస్ ను సీజ్ చేయాలని పోలీసులు నిర్ణయించారు. ఫామ్ హౌస్పై సీపీ యాక్ట్ నమోదు చేశారు. ఆర్డీవో సమక్షంలో ఫామ్ హౌస న్ను పోలీసులు సీజ్ చేశారు. రోహిత్ రెడ్డి పీఏ సిల్వర్ శరత్ కుమార్ వద్ద కొకైన్ ప్యాకెట్స్ ఉండటాన్ని పోలీసులు గుర్తించారు. కొకైన్ అందరికీ పంచి మిగిలినది జేబులుపెట్టుకున్నానని తన స్టేట్మెంట్లో శరత్ కుమార్ పేర్కొన్నట్లు సమాచారం. శరత్ కుమార్ ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు కౌశిక్ రవిని ప్రశ్నించారు. సిమ్లా నుంచి కౌశిక్ రవి డ్రగ్స్ తెచ్చినట్లు పోలీసులు గుర్తించారు.

### లోతుగా దర్యాప్తు చేస్తున్నాం: డీసీపీ యోగేష్ గౌతమ్ వెల్లడి

ఈ పార్టీలో ఎంపీతోపాటు పొలిటికల్ లీడర్లు, వీఐపీ లు పాల్గొనడం, మహిళ కూడా ఉండటం.. పోలీసు లను బెదిరిస్తూ గాల్లోకి కాల్పులు జరపడాన్ని తీవ్రంగా పరిగణించి లోతుగా దర్యాప్తు చేస్తున్నామని చేవెళ్ల డీసీపీ యోగేష్ గౌతమ్ పేర్కొన్నారు. రోహిత్రెడ్డి ఫామ్హౌ డ్రగ్స్ పార్టీని భగ్నం చేసిన ఈగల్ టీం.. ఫామ్ హౌస్లో రెండు గ్రాముల కొకైన్ సీజ్ చేసినట్లు తెలిపారు. ఈగల్ టీ మన్ను చూసి నమిత్ శర్మ గాల్లో ఫైర్ చేశారని, గన్ లైసెన్స్ రితేష్రెడ్డి పేరు మీద ఉందని చెప్పారు. డ్రగ్స్ పాజిటివ్ వచ్చిన ఐదుగురు.. వేరే చోట డ్రగ్స్ తీసుకున్నట్లు చెబుతున్నారని డీసీపీ గౌతమ్ వెల్లడించారు. ఫామస్లపై కార్డన్ సెర్చ్ ఆపరేషన్స్ చేస్తున్నామని పేర్కొన్నారు. నిందితులపై బిఎన్ఎస్ చట్టం సెక్షన్ 109తో పాటు ఆర్మ్స్ యాక్ట్, ఎన్డీపీఎస్ సెక్షన్ (22), ఎక్సైజ్ యాక్ట కింద కేసు నమోదు చేశామని, డ్రగ్స్ పార్టీలో ఖరీదైన మద్యం, హుక్కా లభించినట్లు తెలిపారు.



# పేదల ఇండ్లు కూలిస్తే ఖబడ్దార్

## మిస్టర్ రంగనాథ్.. కోర్టుకీడుస్తా

## జాగ్రత్త మూసీ ప్రక్షాళన పేరుతో ప్రజాధనం దోపిడీ

## ప్రపంచ బ్యాంకుకు తాకట్టు పెట్టేందుకే ఈ ప్రాజెక్ట్

## కల్వకుంట్ల కవిత ధ్వజం

హైదరాబాద్ : మూసీ ప్రక్షాళన పేరుతో ప్రభుత్వం ప్రజాధనాన్ని దోపిడీ చేసేందుకు ప్రయత్నిస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ప్రభుత్వం ఇటీవల ఇచ్చిన ప్రజెంటేషన్లో మూసీ ప్రక్షాళన వల్ల ప్రజలకు జరిగే మేలు ఏంటో ఎక్కడా చెప్పలేదని ఆమె విమర్శించారు. ఆదివారం బంజారాహిల్స్ ని జాగృతి కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ మూవీ ప్రాజెక్టు అంచనాలు అడ్డగోలుగా పెరుగుతున్నాయని, కేవలం ఆరు నెలల క్రితం 5,041 కోట్లు అని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు అదే పేజ్-1 కోసం దాదాపు 7 వేల కోట్లు ఖర్చు అవుతుందని చెప్పడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. ఈ కొద్ది రోజుల్లోనే 1,400 కోట్లు ఎందుకు పెరిగాయో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాజెక్టు కేవలం ప్రపంచ బ్యాంకుకు రాష్ట్రాన్ని తాకట్టు పెట్టేందుకేనని ఆమె ధ్వజమెత్తారు. గత ప్రభుత్వం మూవీ రివర్ బెడ్లో నిర్మాణాలకు అనుమతి నిరాకరించిందని కవిత గుర్తు చేశారు. గతంలో 30 లక్షల చదరపు అడుగుల నిర్మాణాలకు అనుమతి ఇవ్వలేదనీ, కానీ ఈ ప్రభుత్వం పేజ్-1లోనే 18 లక్షల చదరపు అడుగుల నిర్మాణాలకు ఎలా అనుమతిచ్చిందో... దీని వెనుక ఉన్న మాయాజాలం ఏమిటో తేల్చాలని నిలదీశారు. బాధితులతో కాకుండా రియల్ ఎస్టేట్, ప్రపంచ బ్యాంకు ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించడమేంటని ఆక్షేపించారు. మూసీ పరిరక్షణ అంటే ఆక్రమణలు జరగకుండా, వ్యర్థాలు కలవకుండా చూడాలని.. కానీ పేదల ఇళ్లు కూల్చి పెద్దలకు భూములు పంచుతామంటే ఊరుకోబోమన్నారు. వెలుగుమట్ల బాధితులకు న్యాయం అరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందన్నారు. ప్రభుత్వం జసలైన బాధితులకు కాకుండా కాంగ్రెస్ కార్యకర్తలకు పట్టాలిచ్చిందని ఆరోపించారు. ఈ నెల 17న అక్కడ ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ వేస్తామనఆమె వెల్లడించారు.

### సోషల్ మీడియాలో హైడ్రా కమిషనర్ తప్పుడు ప్రచారం

హైడ్రా కమిషనర్ రంగనాథ్ తనపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మిస్టర్ రంగనాథ్ కోరుకు ఈడుస్తా జాగ్రత్తగా ఉండాలని కవిత హెచ్చరించారు. ఆదిత్య కన్స్ట్రక్షన్ 0.37 ఎకరాలు ఆక్రమించిందని గతంలో రంగనాథ్ స్వయంగా లేఖ రాశారని, అదే విషయాళున్ని రాను ధర్నాలో ప్రస్తావిస్తే వీడియోలకు ఎడిట్ చేసి తనపై విడుకుగా త అని కవిత మండిపడ్డారు. హైడ్రా దేవులలో పేదల ఇళ్లను కూలుస్తూ పెద్దవారికి, కొత్తుగా మారుకొందని విమర్శించారు. తాను చేసిన 6 ఫిర్యాదులపై ఎందుకు. చర్యలు తీసుకోలేదని కవిత ప్రశ్నించారు.

# కాంగ్రెస్ మోసాలను సహించం

## ప్రజల తిరుగుబాటు అనివార్యం అవుతుంది

## బీసీ డిక్లరేషన్ మేరకు బడ్జెట్లో నిధులు కేటాయించాలి

## బీఆర్ఎస్లో చేరిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో హరీష్ రావు



**హైదరాబాద్ :** పేద, బడుగు, మైనారిటీ బలహీన వర్గాల సంక్షేమాన్ని విస్మరించి వ్యక్తి గత ప్రయోజనాలకోసం వ్యవస్థలను భ్రష్టుపట్టిస్తున్న రేవంత్రెడ్డిని ప్రజాక్షేత్రంలోనే గాకుండా, చట్టసభలోనూ నిలదీస్తామని బీఆర్ఎస్ శాసనసభా పక్ష ఉపనేత తన్నీరు హరీష్ రావు హెచ్చరించారు. ఎన్నికల ముందు సమాజిక వర్గాల వారీగా హామీలు గుప్పించి అధికారం చేపట్టగానే ఇచ్చిన హామీలను విస్మరించారని మండిపడ్డారు. బీసీలకు ద్రోహం చేసిన రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేసేంతవరకు వదిలే ప్రసక్తే లేదని, తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఆదివారం హైదరాబాద్ లోని హరీష్ రావు నివాసంలో పటాన్చెరు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన బీసీ డిక్లరేషన్కు అతీగతీ లేకుండా పోయిందని మండిపడ్డారు. ఏటా రూ. 20 వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్లు బీసీల కోసం ఖర్చు చేస్తామని ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని దుయ్యబట్టారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పటాన్ చెరు నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, పటాన్ చెరు మండల ఇంచార్జ్ మాజీ జడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో క్యాసారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. హరీశ్రవు వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో నక్క మల్లేశ్ గౌడ్, కాసా ధనుంజయ్ గౌడ్, పవన్ గౌడ్, చరణ్ గౌడ్, వికాస్ గౌడ్, కాసా వినయ్ గౌడ్, పట్లోళ్ల తిరుపతి రెడ్డి, వీర స్వామి గౌడ్, సాయి గౌడ్, బచ్చుగూడెం ఎల్లయ్య యాదవ్, కాసా రాజు గౌడ్, అత్తెల్లి శ్రీకాంత్ రెడ్డి, పెద్దోళ్ల రాజు ఉన్నారు.



# ఆర్టీసీలో సమ్మె సైరన్!

**26 నుంచి సమ్మెకు నోటీసిచ్చిన జేఏసీ**

**పెండింగ్ సమస్యలు తీర్చాలని డిమాండ్**

**గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగేనా?**

**అపాయింటెడ్ డే ప్రక్రియ అటకెక్కినట్లేనా?**

**ఎలక్ట్రిక్ బస్సుల రాకతో భయం**

**బకాయిలపై నోరెత్తని బడా బాబులు**

**సమ్మెపై సర్కార్లో కొరవడిన స్పందన**

**హైదరాబాద్ :** ఆర్టీసీ ఉద్యోగులు సమ్మెకు సిద్ధమయ్యారు. తమ పెండింగ్ సమస్యలను పరిష్కరించు క నేందుకు సమ్మె మార్గమే శరణ్యమని అధికారులకు నోటీసు ఇచ్చారు. తమ సమస్యలను పరిష్కరించనిపక్షంలో ఈ నెల 26 నుంచి సమ్మెకు దిగుతామని మూడు రోజుల క్రితం ఆర్టీసీ ఉద్యోగుల జేఏసీ ప్రకటించింది. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం స్పందించాలంటూ ఆర్టీసీ జేఏసీ ప్రభుత్వానికి మార్చి 13వ తేదీని డెడ్లైన్ విధించింది. అయినప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నుంచి ఉలుకూ పలుకూ లేకపోవడంతో సమ్మెకు దిగుతున్నట్లు చట్టపరంగా యాజమాన్యానికి నోటీసు ఇచ్చారు.

### ప్రధానంగా ఇవీ డిమాండ్లు..

ఆర్టీసీ జేఏసీ మొత్తం 31 డిమాండ్లతో కూడిన నోటీసును యాజమాన్యానికి అందించారు. ఇందులో ఆర్థికపరమైన అంశాలతోపాటు సంస్థ మనుగడకు సంబంధించిన కీలక డిమాండ్లు ఉన్నాయి. ఆర్టీసీని పూర్తిగా ప్రభుత్వంలో విలీనం చేసి, ఉద్యోగులందరికీ ప్రభుత్వ ఉద్యోగుల హోదా కల్పించాలని ప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 2017నాటి వేతన -సవరణను అమలు చేసినప్పటికీ, దానికి సంబంధించిన ఎరియర్స్ ఇంకా చెల్లించలేదు. సుమారు రూ.2,150కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని కార్మికులు కోరుతున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి పథకం కింద సంస్థకు రావాల్సిన నిధుల్లో కోత విధిస్తున్నారని కార్మికులు ఆరోపిస్తున్నారు. నెలకు రూ.350కోట్ల చొప్పున ఎలాంటి మినహాయింపులు లేకుండా ఆర్టీసీకి చెల్లించాలని వారు కోరుతున్నారు. గత ప్రభుత్వ బకాయి రూ.2500కోట్లు వెంటనే విడుదల చేయాలని కోరుతున్నారు. ఎలక్ట్రిక్ బస్ల నిర్వహణను ప్రైవేటు సంస్థలకు అప్పగించకుండా ఆర్టీసీ ద్వారానే నడపాలని సూచించింది. మహాలక్ష్మి పథకం అమలులోకి వచ్చిన తర్వాత బస్సుల్లో ప్రయాణికుల రద్దీ పెరిగి.. కండక్టర్లు, డ్రైవర్లపై పని భారం అధికమైందని, దీనిని తగ్గించేలా చర్యలు తీసుకోవాలని కార్మికులు కోరుతున్నారు. మరోవైపు ఆంక్షలను ఎత్తివేసి తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

### తీవ్రమైన పని ఒత్తిడిలో కార్మికులు

గతంలో తెలంగాణ ఆర్టీసీలో దాదాపు 56 వేల మందికిపైగా కార్మికులు ఉండగా.. ప్రతిరోజూ 30లక్షల కిలోమీటర్ల వరకు తమ సేవలు అందేవని కార్మికులు అంటున్నారు. 18 వేలకు పైగా కార్మికులు, ఉద్యోగులు రిటైర్ అయినప్పటికీ ఆర్టీసీలో కొత్త నియామకాలు చేపట్టకపోవడంతో ఆ పని భారమంతా ఉన్నవారిపైనే పడుతున్నదని వాపోతున్నారు. దీంతో 8 గంటలు పనిచేయడమే గగనమైన పరిస్థితుల్లో 14 నుంచి 16 గంటల వరకు పనిచేయాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంపీడబ్ల్యూ యాక్ట్కు భిన్నంగా యాజమాన్యం తమతో వెట్టిచారం చేయిస్తున్నదని ఆరోపిస్తున్నారు. ఒత్తిడిని తట్టుకోలేక ఎందరో అనారోగ్యానికి గురై చనిపోయారని చెప్తున్నారు.

# కాఫీ అంటేే పడి చస్తాను

**ఇజ్రాయెల్ ప్రధాని కొత్త వీడియో**

**కాఫీ తాగుతూ మరణ పుకార్లకు నెతన్యాహూ చెక్**



సోషల్ మీడియాలో వ్యాప్తి చెందిన ఊహాగానాలకు కొత్త వీడియోలో ఆయన స్పందించారు. ఇటీవల ఇరాన్తో జరుగు తున్న యుద్ధం నేపథ్యంలో నెతన్యాహు మరణించారని, ఆయన వీడియోలు ఏఐతో తయారు చేసినవని, ఒక వీడియో ంది ఈ ఊహాగానాలను ఎగతాళి చేస్తూ లో ఆరు వేళ్లు కనిపిస్తున్నాయని వైరల్ పోస్టులు వచ్చాయి. ఆ వీడియోలో ఆయన చేతిలో ఆరు వేళ్లు కనిపించడం వల్ల ఏఐ జనరేటెడ్ అని ఊహలు రాగా, ఆయన మరణం గురించి పెద్ద ఎత్తున చర్చ జరిగింది. నెతన్యాహు కొత్త వీడియో విడుదల చేశారు. వీడియోలో ఆయన ఒక కేఫ్లో కాఫీ అర్డర్ చేస్తూ కనిపిస్తారు. నేను చనిపోయాను... కాఫీ కోసం అంటూ హాస్యంగా మాట్లాడారు. హిబ్రూ భాషలో ఉపయోగించే సామెత ప్రకారం ఏదైనా బాలా ఇష్టపడితే చనిపోయేంత అని అర్థం వస్తుంది. అలాగే నేను నా దేశాన్ని, ప్రజలను తనిపోయేంత ఇష్టపడతాను అని చెప్పారు. ఆ వీడియోలో ఆయన రెండు చేతులు ఎత్తి పది వేళ్లు చూపించి. ఆరు వేళ్ల ఊహలను కూడా ఎగతాళి చేశారు. ఈ వీడియో ద్వారా మరణ ఊహాగానాలు పూర్తిగా తప్పుడు వార్తలని తాను " బాగున్నానని స్పష్టం చేశారు. ఐజ్రాయెర్ ప్రభుత్వం అధికాని వర్గాలు కూడా ఈ మరణ వార్తలను తప్పుడు-సమాచారమన్ని బండించాయి. ఈ వీడియో సోషల్ మీడియాలో వెంట్ అవుతోంది. ఇజ్రాయెల్ ప్రధాని జెంజమిన్ నెతన్యాహు మరణం పుకార్ల మధ్య ఇరాన్ భీకర హెచ్చరిక జారీ చేసించి ఆయన బతికే ఉంటే.. వెంటాడి చంపేస్తాం అని మీద గారి భళాలు (వాటరసీ) స్పష్టం చేశాయి. ఈ పిట్టల హంతకుడు (సవ్యా) హు) బతికి ఉంది. మా పూర్తి శక్తితో వెంటాడి చంపి తీరుతాం. అతడిని వదిలిపెట్టే ప్రసక్తి లేదు అని తీవ్రంగా హెచ్చరించారు మరణ ప్రకార్లను ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం తీవ్రంగా ఖండించింది. ఆవన్సీ వన్ని పచ్చి అబద్ధాలు పేడి న్యూస్, ప్రధాని పూర్తి ఆరోగ్యంతో ఉన్నారు, తన బాధ్యతలు స అని సృష్టం చేశారు. మీడియాకు ఇచ్చిన సంవాదాన ఆయన కార్యాలయంపై విధంగా తెశనుంది.

# దేశంలో ఎన్నికల నగరా

**బెంగాల్, తమిళనాడు, కేరళ, అసోం రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరిలో ఎన్నికలు**

**పలు రాష్ట్రాల్లోని 8 స్థానాలకు ఉప ఎన్నికలు కూడా.. కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూలు విడుదల**

**బెంగాల్లో ఏప్రిల్ 23, 29న రెండు విడతల్లో.. తమిళనాడులో ఏప్రిల్ 23న ఒకే విడతలో..**

**అసోం, కేరళ, పుదుచ్చేరిలో ఏప్రిల్ 9న ఒకే విడతలో పోలింగ్**

**ఆయా రాష్ట్రాల్లో అమల్లోకి ఎన్నికల కోడ్: సీఈసీ**

**బాధ్యతగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సీఈసీ జ్ఞానేశ్ కుమార్ సూచన**




**న్యూఢిల్లీ :** దేశంలో మళ్లీ ఎన్నికల నగరా మోగింది. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ, అస్సాం, పుదుచ్చేరిల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ను కేంద్ర ఎన్నికల సంఘం ఆదివారం విడుదల చేసింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్కు మార్ ఎన్నికల తేదీలు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల కమిషనర్లు సుఖ్ బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషి పాల్గొన్నారు. ఒకే ఫేజ్లో అస్సాం, కేరళ, పుదుచ్చేరిలో ఎన్నికలు నిర్వహించనున్నా రు. అస్సాం, పుదుచ్చేరి, కేరళలో మార్చి 16న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. అదేరోజు నుంచి మార్చి 23 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. మార్చి 24న నామినేషన్లు పరిశీలిస్తారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు మార్చి 26న ముగియనుంది. ఏప్రిల్ 9న ఎన్నికలు నిర్వహించి, మే 4న ఓట్లు లెక్కించి విజేతను ప్రకటించనున్నారు. తమిళనాడులో ఒకే దశలో అసెంబ్లీ



ఎన్నికలు నిర్వహించను న్నారు. తమిళనాడులో మార్చి 30న అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. మొత్తం 234 స్థానాలకు ఒకే దశలో ఎన్నికలు జరగనున్నాయి. ఏప్రిల్ 23న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించి, మే 4న ఓట్ల లెక్కింపు చేపడతారు. పెద్ద రాష్ట్రమైన పశ్చిమ బెంగాల్ లో రెండు దశలలో ఎన్నికలు నిర్వహించనున్నారు. గతంలో ఎక్కువ సార్లు నిర్వహించినా ఇప్పుడు రెండు దశల్లోనే పోలింగ్ను ఏర్పాటు చేయను న్నట్లుగా ఈసీ తెలిపింది. బెంగాల్ లో తొలి దశలో 152 నియో జకవర్గాల్లో, రెండో దశలో 142 నియోజకవర్గాల్లో ఎన్నికలు నిర్వహించను న్నారు. బెంగాల్లో తొలి దశ ఎన్నికలు ఏప్రిల్ 23న, రెండో దశ ఎన్నికలు ఏప్రిల్ 29న నిర్వహించి, మే 4వ తేదీన ఫలితాలను వెల్లడించనున్నారు. నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతం కలిపి దేశ జనాభాలో దాదాపు 5వ వంతు భాగం. దాదాపు 17.4కోట్ల మంది ఓటర్లు ఉ ండగా 824 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. 2.19 లక్షల పోలింగ్ బూత్లు, మొత్తం 25 లక్షల మంది అధికారులు ఎన్నికల ప్రక్రియలో పాల్గొంటారు. తొలిసారి ఓటు వేయనున్న యువత బాధ్యతగా ఓటు హక్కు వినియోగించుకో వాలని సీఈవో జ్ఞానేష్ కుమార్ కోరారు.

### మరో 8 స్థానాలకు ఉప ఎన్నికలు

గోవా, కర్ణాటక, గుజరాత్, మహారాష్ట్ర, నాగాలాండ్, త్రిపురలోని 8 స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. గోవా, కర్ణాటక, నాగాలాండ్ త్రిపురలో ఉప ఎన్నికలు ఏప్రిల్ 9న జరగనుండగా.. గుజరాత్, మహారాష్ట్రలో ఉ ప ఎన్నికలు ఏప్రిల్ 23న నిర్వహించనున్నారు.

# జగడంలో జలసంధి

**అమెరికా, ఇజ్రాయెల్కు నో ఎంట్రీ.. ఇరాన్ స్పష్టీకరణ**

**యుద్ధ నౌకలు పంపండి మిత్రదేశాలకు ట్రంప్ పిలుపు**

**బతికి ఉంటే ఇజ్రాయెల్ పీఎంను చంపేస్తాం**

**ఇరాన్ సైనిక దళాల వార్నింగ్**

**నెతన్యాహు బతికే ఉన్నారు**

**ఇజ్రాయెల్ పీఎం కార్యాలయం ప్రకటన**

**యుద్ధాన్ని ఆపండి: ఇరాన్**

**లొంగిపోతేనే ఆపుతాం: ట్రంప్**



**న్యూఢిల్లీ:** యుద్ధానికి పూర్తి ముగింపు తీసుకువచ్చే ఏ చర్యనైనా తమ దేశం స్వాగతిస్తుందని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి స్పష్టం చేశారు. ఇరాన్ ప్రభుత్వ మీడియా ప్రకారం యుద్ధానికి పూర్తి ముగింపు తీసుకువచ్చే ఏ చొరవనైనా టెహ్రాన్ స్వాగతిస్తుంది అని అరాఘీ తెలిపారు. అరాఘ్చి తన టెలిగ్రామ్-ూ ఛానెల్లో పేర్కొన్నట్లు, పలు గల్ఫ్ దేశాల నేతలతో ఇరాన్ సంప్రదింపులు జరుపుతోంది. యుద్ధానికి పూర్తి ముగింపు కలిగించే ఏ చర్యనైనా స్వాగతిస్తామని, పొరుగు దేశాలతో సంభాషణలకు సిద్ధంగా ఉన్నామని వివరించారు. అమెరికా-ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో ఇరాన్ పౌర ప్రాంతాలపై దాడులను అరాఘ్చి ఖండించారు. పౌర ప్రాంతాలపై దాడుల బాధ్యత ఎవరిదో తెలుసుకోవడానికి పొరుగు దేశాలతో కమిటీ ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. హార్ముజ్ జలసంధిని అమెరికా, ఇజ్రాయెల్ దేశాలకు కాకుండా మిగిలిన అన్ని దేశాలకు తెరిచి ఉంచుతామని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ ఆరాఘ్చి తెలిపారు. ఎంఎస్ నౌ అనే మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో నిజానికి ఈ జలసంధి తెరిచి ఉంది. కానీ మన శత్రువులకు, మనపై దాడులు చేస్తున్నవారికి, వారి మిత్రదేశాలకు చెందిన ట్యాంకర్లు, నౌకలకు మాత్రమే మూసివేయబడింది. మిగిలినవి స్వేచ్ఛగా ప్రయాణించవచ్చు. అమెరికా, ఇజ్రాయెల్ నౌకలు, ట్యాంకర్లు తప్ప మిగతా దేశాల నౌకలు ఈ మార్గంలో సాధారణంగా తిరుగుతున్నాయని, జలసంధి పూర్తిగా మూసివే యబడలేదని అరాఘ్చి స్పష్టం చేశారు. ఇది ప్రపంచ చమురు రవాణాకు కీలకమైన మార్గం కాబట్టి, ఇరాన్ తమ శత్రువులను మాత్రమే లక్ష్యంగా చేసుకుంటున్నట్లు తెలిపారు. యుద్ధం విస్తరణకు దారితీసే ఏ చర్యనైనా ఇతర దేశాలు తీసుకోకూడదని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి గట్టిగా కోరారు. ఫ్రాన్స్ విదేశాంగ మంత్రి జీన్-నోయెల్ బారోత్తో జరిగిన టెలిఫోన్ సంభాషణలో ఇజ్రాయెల్, అమెరికాలతో కొనసాగు తున్న యుద్ధం విస్తరణకు దారితీసే ఏ చర్యనైనా ఇతర దేశాలు చేయక వాడదు. ఉద్రిక్తతలు పెరిగి సంఘ-ర్షణ విస్తరించకుండా ఉండాలని, ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఉండాలని అరామ్చి విజ్ఞప్తి చేశారు. హార్ముజ్ జలసంధిని రక్షించడానికి మిత్ర దేశాల నౌకలను పంపాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పిలుపు నిచ్చిన నేపథ్యంలో ఇరాన్ మంత్రి పైవిధంగా స్పందించారు.

### యుద్ధం ఆపం: ట్రంప్

యుద్ధాన్ని ముగించే ఇరాన్ ఒప్పందానికి అమెరికా ఇంకా సిద్ధంగా లేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. ఎన్బీసీ న్యూస్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఇరాన్ ఒప్పందం కోసం సిద్ధంగా ఉంది. కానీ నేను ఒప్పందం చేసుకోలేను ఎందుకంటే షరతులు ఇంకా సరిపడా లేవు. ఏ ఒప్పందమైనా చాలా బలంగా, దృఢంగా ఉండాలి అని ట్రంప్ తెలిపారు. ఇరాన్ ప్రతిపాదించిన షరతులు సరిపోలే దని, మరిన్ని మెరుగైన షరతులు రావాలని చెప్పారు. ఇరాన్ నాయం త్వం ఇంకా బతికే ఉందా అని కూడా ట్రంప్ ప్రశ్నిం చారు.

ఒప్పందం కోసం ఇరాన్ పూర్తిగా లొంగిపోవాలని సూచనలు ఇచ్చారు. ఇరాన్ చమురు ఎగుమతి కేంద్రమైన ఖర్గ్ దీవిపై కేవలం సరదాకు మరోసారి బాంబు దాడులు చేయవచ్చని కూడా చెప్పారు. ఇరాన్ తీర ప్రాంతంపై మరిన్ని దాడులను అమెరికా దళాలు జరుపుతాయని హెచ్చరించా రు. ఇరాన్ నౌకలు, పడవలను నీటిలో కాల్చివేస్తాయని తెలిపారు. ఇరాన్ను బలహీనపరుస్తామ ని సూచించారు. హార్ముజ్ జలసంధిని రక్షించడానికి నౌకలు పంపాలని మిత్ర దేశాలకు ట్రంప్ పిలుపునిచ్చారు. ప్రపంచ నూనె సరఫరాకు ఇది కీలకమని, ఇరాన్ మూసివేత ప్రయత్నాలకు వ్యతిరేకంగా అమెరికాతో కలిసి నౌకలు పంపాలని కోరారు.

### ఇస్ఫహాన్పై యూఎస్-ఇజ్రాయెల్ భీకర దాడులు

ఇరాన్కు పారిశ్రామికంగా, సైనిక పరంగా, అణు కేంద్రాల పరంగా కీలకమైన ఇస్ఫహాన్ నగరంపై ఆదివారం ఉదయం సమయంలో భారీ దాడులు జరిగాయి. ఇస్ఫహాన్ మీద దట్టమైన పొగ మేఘాలు ఎగిరిపడుతున్నాయి. ఈ దాడులకు అమెరికా, ఇజ్రాయెల్ దళాలు కారణమని ఇరాన్ మీడియా పేర్కొంది. ఒక ఫ్యాక్టరీపై క్షిపణి దాడి జరిగి, కనీసం 15 మంది మరణించారు. ఆ ఫ్యాక్టరీ హీటర్లు, రిఫ్రిజిరేటర్లు తయారు చేసేది. పని సమయంలో దాడి జరగడంతో కార్మికులు ఎక్కువగా ప్రభావితమయ్యారు. ఇస్ఫహాన్లోని పలు ప్రాంతాల్లో 15కి పైగా పేలుళ్లు వినిపించాయి. సైనిక స్థావరాలు, ఐఆర్జీసీ వైమానిక బేస్లు కూడా లక్ష్యాలుగా మారాయి. దాడుల తర్వాత నగరం మీద దట్టమైన పొగ మేఘాలు ఎగిరిపడ్డాయి. వీడియో లు, చిత్రాల్లో భారీ పొగలు, మంటలు కనిపిస్తున్నాయి. యుద్ధ విమానాలు తక్కువ ఎత్తులో ఎగురుతున్నట్లు సాక్షులు తెలిపారు. గగనతల రక్షణ వ్యవస్థలు సక్రియంగా పనిచేయలె "దని నివేదికలు వచ్చాయి. ఇరాన్ మీడియా ప్రకారం, ఈ దాడు లు పౌర ప్రాంతాలను కూడా ప్రభావితం చేశాయి. ఆసుపత్రులు, పాఠశాలలు ప్రమాదంలో పడ్డాయని కొన్ని నివేదికలు చెబుతున్నాయి. మొత్తం మరణాల సంఖ్య డజన్లలో ఉ ందని అంచనా.

# సంస్థ కంటే ఏ జట్టూ ఎక్కువ కాదు..

## టీ20 వరల్డ్ కప్ వివాదాలపై జై షా ఘాటు వ్యాఖ్యలు!

టీ20 ప్రపంచకప్ 2026 ప్రారంభానికి ముందు చోటుచేసుకున్న తీవ్ర ఉత్కంఠ, రాజకీయ పరిణామాలపై ఐసీసీ ఛైర్మన్ జై షా తొలిసారి నోరు విప్పారు. ముంబైలో జరిగిన 'ఇండియన్ బిజినెస్ లీడర్ అవార్డ్స్' కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ.. కొన్ని జట్లు టోర్నీకి దూరం కావడం వల్ల ఈవెంట్ భవితవ్యం ప్రశ్నార్థకమైన తరుణంలో ఐసీసీ తీసుకున్న కఠిన నిర్ణయాలను సమర్థించుకున్నారు. ఏ ఒక్క జట్టూ అంతర్జాతీయ క్రికెట్ మండలి (×జజ) కంటే పెద్దది కాదని ఆయన స్పష్టం చేశారు. భద్రతా కారణాల సాకుతో భారత్‌కు ప్రయాణించేందుకు బంగ్లాదేశ్ నిరాకరించడం, ఫలితంగా ఆ జట్టును టోర్నీ నుంచి తప్పించి స్కాట్లాండ్‌ను చేర్చుకోవడం అప్పట్లో పెను సంచలనం సృష్టించింది. బంగ్లాకు మద్దతుగా తొలుత భారత్‌తో మ్యాచ్‌ను బహిష్కరిస్తామని పాకిస్థాన్ హెచ్చరించినా, ఆ తర్వాత వెనక్కి తగ్గి టోర్నీలో పాల్గొంది. ఈ పరిణామాలపై స్పందిస్తూ.. "ఒక సంస్థ అంటే అన్ని జట్ల కలయిక. ఏ ఒక్క జట్టు సంస్థను శాసించలేదు" అని జై షా




పరోక్షంగా చురకలు అంటించారు. వివాదాల మధ్య మొదలైనప్పటికీ ఈ వరల్డ్ కప్ వ్యూయర్‌షిప్‌లో సరికొత్త చరిత్ర సృష్టించిందని జై షా వెల్లడించారు. ఒకే సమయంలో సుమారు 7.2 మిలియన్ల మంది డిజిటల్ వ్యూయర్స్ టోర్నీని వీక్షించడం ప్రపంచ రికార్డు అని పేర్కొన్నారు. అసోసియేట్ జట్లైన నేపాల్, జింబాబ్వే, నెదర్లాండ్స్ వంటి దేశాలు దిగ్గజ జట్లకు గట్టి పోటీ ఇవ్వడం క్రికెట్ భవిష్యత్తుకు శుభసూచకమని ఆయన అభినందిం చారు. వరల్డ్ కప్ గెలిచిన టీమ్ ఇండి యా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, కోచ్ గౌతమ్ గంభీర్‌లను ఉ ద్దేశించి జై షా కీలక వ్యాఖ్యలు చేశారు. "శిఖరాగ్రం నుంచి కిందకు పడిపోవడానికి కొన్ని నెలలు చాలు, కానీ మళ్లీ పైకి ఎదగడా నికి ఏళ్లు పడుతుంది. కష్టపడటం ఆపకండి" అని హితవు పలికారు. 2028 ఒలింపిక్స్ కోసం తాను బీసీసీఐలో ఉన్నప్పుడే ప్రణాళికలు వేశానని, ఇప్పుడు జట్టు 2031, 2036 లక్ష్యంగా సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.




## బుమ్రాను ఓ రేంజిలో పొగిడిన పాకిస్థాన్ సెలెక్టర్

టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బూమ్రాపై పాకిస్థాన్ మాజీ ఫాస్ట్ బౌలర్, ప్రస్తుత సెలక్టర్ ఆకిబ్ జావేద్ ప్రశంసల వర్షం కురిపించాడు. బూమ్రా బౌలింగ్ అత్యంత విభిన్నంగా ఉంటుందని, మ్యాచ్‌లో బ్యాటర్లను ఏమాత్రం కుదురుకోనివ్వడని కొనియాడారు. ఇటీవల ముగిసిన 2026 టీ20 ప్రపంచకప్‌లో భారత్ విజేతగా నిలవడంలో కీలక పాత్ర పోషించిన బూమ్రా, 14 వికెట్లతో టోర్నీలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్లలో ఒకరిగా నిలిచిన సంగతి తెలిసిందే. శనివారం జరిగిన ఓ మీడియా సమావేశంలో ఆకిబ్ జావేద్ మాట్లాడుతూ బూమ్రా బౌలింగ్ శైలిని ప్రత్యేకంగా అభినందించాడు. "ప్రస్తుత తరంలో, ఈ ప్రపంచకప్ మొత్తంలో బూమ్రా లాంటి బౌలర్ ఒక్కడే ఉన్నాడు. ఎందుకంటే అతను చాలా భిన్నమైనవాడు, సాధారణ బౌలర్ కాదు. అతని బౌలింగ్ యాక్షన్ కూడా అసాధారణంగా ఉంటుంది. బంతిని వేగంగా, విలక్షణమైన శైలిలో విసరడంతో బ్యాటర్లు అతని బౌలింగ్‌లో లయను అందుకోలేరు. దానికి బూమ్రా అస్సలు అవకాశం ఇవ్వడు" అని వివరించాడు. గతంలో పాకిస్థాన్ దిగ్గజాలు వసీం అక్రమ్, వకార్ యూనిస్‌లు ఎంతటి ప్రభావం చూపించేవారో, ఇప్పుడు బూమ్రా అటువంటి ప్రభావమే చూపిస్తున్నాడని జావేద్ అభిప్రాయపడ్డాడు. "ఈ ప్రపంచకప్‌లో బూమ్రా కాకుండా, వసీం అక్రమ్, వకార్ యూనిస్‌లను ప్రతిబింబించే మరో బౌలర్ ఏ జట్టులోనైనా ఉన్నాడా చెప్పండి. అలాంటి బౌలర్లు ఇప్పుడు కనిపించడం లేదు" అని అన్నాడు. 1992లో ఇమ్రాన్ ఖాన్ కెప్టెన్సీలో ప్రపంచకప్ గెలిచిన పాక్ జట్టులో ఆకిబ్ జావేద్ సభ్యుడిగా ఉన్నాడు. ఇదే సమయంలో, గత 18 నెలలుగా పాకిస్థాన్ జట్టు ప్రదర్శనపై వస్తున్న విమర్శలను ఆకిబ్ జావెద్ తోసిపుచ్చాడు. 2025 ఛాంపియన్స్ ట్రోఫీ, 2026 టీ20 ప్రపంచకప్‌లలో పాక్ త్వరగా నిష్క్రమించడాన్ని, భారత్ చేతిలో ఓటమిని సమర్థించుకున్నాడు. "భారత్–పాకిస్థాన్ మ్యాచ్ మాకు ముఖ్యమే. కానీ మేము ప్రపంచకప్‌లలో భారత్‌ను ఎప్పుడూ ఓడించలేదు. టీ20 ప్రపంచకప్‌లలో ఇరు జట్ల మధ్య రికార్డు 8–1గా ఉంది. 1975 నుంచి మేటి కెప్టెన్లు, అన్ని తరాల ఆటగాళ్లు ఆడినా ఫలితం మారలేదు. ఇక టీ20 ప్రపంచకప్‌లో మేము ఇంగ్లండ్‌తో ఒక్క మ్యాచ్ మాత్రమే ఓడిపోయాం. నెట్ రన్ రేట్ కారణంగానే ముందంజ వేయలేకపోయాం. కాబట్టి మా క్రికెట్ నాశనమైపోయిందని చెప్పేంత పెద్ద సమస్య ఏమీ కాదు" అని జావేద్ వ్యాఖ్యానించారు. ప్రస్తుతం పాకిస్థాన్ జట్టు వన్డే సిరీస్ కోసం బంగ్లాదేశ్‌లో పర్యటిస్తోంది.

## ప్రపంచ హాకీ క్వాలిఫయర్స్ ఫైనల్లో భారత్‌కు నిరాశ




హైదరాబాద్‌లోని జీఎంసీ బాలయోగి హాకీ మైదానంలో శనివారం జరిగిన ఎఫ్ఐహెచ్ హాకీ ప్రపంచకప్ 2026 క్వాలిఫయర్స్ ఫైనల్లో భారత మహిళల జట్టుకు నిరాశ ఎదురైంది. ఇంగ్లండ్‌తో జరిగిన తుది పోరులో భారత్ 0–2 తేడాతో ఓటమి పాలై, టోర్నీలో రెండో స్థానంతో సరిపెట్టుకుంది. ఇంగ్లండ్ తరఫున గ్రేస్ బాల్స్‌డన్ (13'), ఎలిజబెత్ నీల్ (43') గోల్స్ చేసి తమ జట్టుకు విజయాన్ని అందించారు. ఆట ఆరంభంలో భారత్ దూకుడుగా ఆడింది. తొలి రెండు నిమిషాల్లోనే లభించిన పెనాల్టీ కార్నర్‌ను నవనీత్ కౌర్ గోల్‌గా మలచడంలో విఫలమైంది. క్రమంగా పుంజుకున్న ఇంగ్లండ్ తొలి క్వార్టర్ ముగియడానికి ముందు లభించిన పెనాల్టీ కార్నర్‌ను సద్వినియోగం చేసుకుంది. గ్రేస్ బాల్స్‌డన్ గోల్ చేయడంతో ఇంగ్లండ్ 1–0 ఆధిక్యంలోకి వెళ్లింది. రెండో క్వార్టర్‌లో ఇరు జట్లు హోరాహోరీగా తలపడినప్పటికీ ప్రథమార్ధం ముగిసేసరికి స్కోరులో మార్పు రాలేదు. మూడో క్వార్టర్‌లో ఇంగ్లండ్ ఆటపై పట్టు సాధించింది. 43వ నిమిషంలో మిడ్‌ఫీల్డర్ ఎలిజబెత్ నీల్ కొట్టిన బంతి భారత డిఫెండర్‌కు తగిలి గోల్‌పోస్ట్‌లోకి వెళ్లడంతో ఇంగ్లండ్ ఆధిక్యం 2–0కి పెరిగింది. చివరి క్వార్టర్‌లో గోల్ కోసం భారత్ ఎంతగానో ప్రయత్నించింది. చివరి నిమిషాల్లో ఒక పెనాల్టీ కార్నర్ లభించినా ఫలితం లేకపోయింది. దీంతో ఇంగ్లండ్ విజయం సాధించి టైటిల్ గెలుచుకోగా, భారత్ రన్నరప్‌గా నిలిచింది.




## అభిషేక్ క్రేజ్ చూసి మాకు అసూయ వేసేది: సంజు శాంసన్

టీ20 ప్రపంచకప్ 2026ను ముద్దాడిన ఆనందంలో ఉన్న టీమిండియా సభ్యులు తమ అనుభవాలను పంచుకుంటున్నారు. 'ఇండియా టుడే కాన్‌క్లేవ్'లో పాల్గొన్న సంజూ శాంసన్, తన ఓపెనింగ్ భాగస్వామి అభిషేక్ శర్మపై ప్రశంసలు కురిపిస్తూనే ఒక సరదా నిజాన్ని బయటపెట్టారు. జట్టులో అభిషేక్‌కు ఉన్న క్రేజ్ చూసి తామంతా ఒకానొక సమయంలో అసూయపడ్డామని నవ్వుతూ చెప్పుకొచ్చారు. "అభిషేక్ ఇప్పుడు టీమిండియాకు అసలైన సూపర్ స్టార్. మేము ఎక్కడికి వెళ్లినా, బస్సును ఫ్యాన్స్ చుట్టుముట్టి 'అభిషేక్.. అభిషేక్..' అని అరుస్తుంటే మాకు ఆశ్చర్యం వేసేది. అందరూ ఇతన్నే చూస్తున్నారా? మమ్మల్ని ఎవరూ గమనించడం లేదా? అని జట్టులోని కుర్రాళ్లం ఒకరి మొహాలు ఒకరం చూసుకుని సరదాగా ఈర్ష్య పడేవాళ్లం" అని సంజూ పేర్కొన్నాడు. అభిషేక్ వ్యక్తిత్వం, అతడు ఆటను ఆస్వాదించే తీరు అందరికీ ఇష్టమని చెప్పాడు. సంజూ–అభిషేక్ జోడీని సాధారణంగా 'ఐస్ అండ్ ఫైర్' (ఒకరు కూల్, ఒకరు అగ్రెసివ్) అని పిలుస్తుంటారు. కానీ సంజూ దీనిని విభేదిస్తూ.. "మేము ఐస్ అండ్ ఫైర్ కాదు, 'ఫైర్ అండ్ ఫైర్' (మంటకు మంట). ఒకవేళ అతడు తగ్గితే నేను బాదుతాను, నేను తగ్గితే అతడు విరుచుకుపడతాడు. మా ఇద్దరి మధ్య కేరళ–పంజాబీ బంధం చాలా బలంగా ఉంది. క్రీజులో మా మధ్య కమ్యూనికేషన్ చాలా సింపుల్‌గా ఉంటుంది. బంతి ఎలా వస్తుందని అతడు అడిగితే.. 'బానే వస్తోంది, సిక్సర్ కొట్టు' అని నేను చెబుతాను. అంతా చాలా నేచురల్ గా జరిగిపోతుంది" అని వివరించారు. అహ్మదాబాద్‌లో జరిగిన టీ20 వరల్డ్ కప్ ఫైనల్లో న్యూజిలాండ్‌పై భారత్ 255 పరుగుల భారీ స్కోరు చేయడంలో ఈ జోడీ పాత్ర మరువలేనిది. పవర్ ప్లేలోనే 98 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి కివీస్ బౌలర్లను వణికించారు. ఈ మ్యాచ్‌లో సంజూ 89 పరుగులు చేయగా, అభిషేక్ కేవలం 21 బంతుల్లోనే 52 పరుగులు చేసి విధ్వంసం సృష్టించాడు. ముగింపులో సంజూ సరదాగా ఒక సలహా ఇస్తూ.. "భాయ్.. ఇక నువ్వు త్వరగా పెళ్లి చేసేసుకో" అంటూ అభిషేక్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించాడు.



## అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్ బై చెప్పిన పాకిస్థాన్ మాజీ కెప్టెన్

పాకిస్థాన్ మాజీ కెప్టెన్, వికెట్ కీపర్ బ్యాటర్ సర్ఫరాజ్ అహ్మద్ తన అంతర్జాతీయ క్రికెట్ కెరీర్‌కు ముగింపు పలికాడు. సుమారు రెండు దశాబ్దాల పాటు సాగిన తన ప్రయాణానికి ఆదివారం వీడ్కోలు పలుకుతున్నట్లు ప్రకటించాడు. 2017లో సర్ఫరాజ్ సారథ్యంలోనే పాకిస్థాన్ జట్టు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకోవడం విశేషం. 37 ఏళ్ల సర్ఫరాజ్ పాకిస్థాన్ తరఫున 54 టెస్టులు, 117 వన్డేలు, 61 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. అన్ని ఫార్మాట్లలో కలిపి 6,164 పరుగులు చేశాడు. ఇందులో 6 సెంచరీలు, 35 అర్ధ సెంచరీలు ఉన్నాయి. వికెట్ కీపర్‌గా 315 క్యాచ్‌లు, 56 స్టంపింగ్‌లతో సత్తా చాటాడు. జూనియర్, సీనియర్ స్థాయిలో ఐసీసీ టైటిళ్లు గెలిపించిన ఏకైక కెప్టెన్‌గా సర్ఫరాజ్ అరుదైన రికార్డును సొంతం చేసుకున్నాడు. 2006లో అతడి నాయకత్వంలోని అండర్–19 జట్టు ప్రపంచకప్ ఫైనల్‌లో భారత్‌ను ఓడించి టైటిల్ గెలిచింది. సర్ఫరాజ్ కెప్టెన్సీలో పాకిస్థాన్ జట్టు టీ20 ఫార్మాట్‌లో అగ్రస్థానానికి చేరడంతో పాటు వరుసగా 11 సిరీస్‌లు గెలిచి ప్రపంచ రికార్డు సృష్టించింది. బాబర్ అజామ్, షహీన్ అఫ్రిది, హసన్ అలీ, ఫఖార్ జమాన్ వంటి స్టార్ ఆటగాళ్లు అతడి కెప్టెన్సీలోనే వెలుగులోకి వచ్చారు. "పాకిస్థాన్ తరఫున ఆడటం నా జీవితంలో దక్కిన గొప్ప గౌరవం. జట్టును అన్ని ఫార్మాట్లలో నడిపించాలన్న నా కల నెరవేరింది. నా ఎదుగుదలకు సహకరించిన సహచరులకు, కోచ్‌లకు, అభిమానులకు కృతజ్ఞతలు" అని సర్ఫరాజ్ తన ప్రకటనలో పేర్కొన్నాడు. 2007లో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన సర్ఫరాజ్, తన చివరి మ్యాచ్‌ను 2023లో ఆస్ట్రేలియాపై ఆడాడు. ప్రస్తుతం అతను పాకిస్థాన్ షహీన్స్, అండర్–19 జట్లకు మేనేజర్, మెంటార్‌గా వ్యవహరిస్తున్నాడు. కాగా, మైదానంలో బద్ధకంగా ఉంటాడని సర్ఫరాజ్ పలు పర్యాయాలు విమర్శలు ఎదుర్కొన్నాడు.



### మ్యాజిక్ జరిగింది.. ముహూర్తం కుదిరింది...

# ట్రైలర్ అదిరింది

## ఉస్తాద్ ట్రైలర్ పై చిరంజీవి మెగా ప్రశంసలు

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటిస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' థియేట్రికల్ ట్రైలర్ నిన్న విడుదలై యూట్యూబ్‌లో సంచలనం సృష్టిస్తోంది. ఇప్పటికే ఈ ట్రైలర్ 14 మిలియన్లకు పైగా వ్యూస్‌తో దూసుకుపోతోంది. ఉగాది పండుగ కానుకగా మార్చి 19న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో, ట్రైలర్‌పై మెగాస్టార్ చిరంజీవి ప్రశంసలు కురిపించగా, దర్శకుడు హరీశ్ శంకర్ కృతజ్ఞతలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ ట్రైలర్‌పై సోషల్ మీడియా వేదికగా చిరంజీవి స్పందించారు. "మ్యాజిక్ జరిగింది.. ముహూర్తం కుదిరింది.. ట్రైలర్ అదిరింది.. ఉగాదికి "ఉస్తాద్ భగత్ సింగ్" తో అన్నీ శుభాలే!!" అని తనదైన శైలిలో ట్వీట్ చేశారు. పవన్ కల్యాణ్, దర్శకుడు హరీశ్ శంకర్, చిత్ర బృందానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. చిరంజీవి ట్వీట్‌కు దర్శకుడు హరీశ్ శంకర్ ఉద్వేగభరితంగా బదులిచ్చారు. విదేశాల్లో ఉన్నప్పటికీ సమయం తీసుకుని ట్రైలర్ చూసినందుకు ధన్యవాదాలు తెలిపారు. "అయ్యబాబోయ్... అన్నయ్య !! మీ టైమింగ్, రైమింగ్ చూస్తుంటే మీకు ట్రైలర్ ఏ రేంజులో నచ్చిందో నాకర్థమైంది. 'మెగా ఆశీర్వాదం' కూడా దొరికింది కాబట్టి ఇక మెరుపు వేగంతో దూసుకెళ్లడమే. ఎందుకంటే.. మీరు ట్వీటు పెడితే...హీటు పెరిగినట్టే!!" అని హరీశ్ శంకర్ తన పోస్టులో పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ సంభాషణ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ట్రైలర్‌కు వస్తున్న అద్భుతమైన స్పందనకు చిరంజీవి ప్రశంసలు తోడవడంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. హరీశ్ శంకర్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై రూపుదిద్దుకున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రానికి దేవి శ్రీ ప్రసాద్ పాటలు అందించగా, తమన్ బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ సమకూర్చాడు. ఈ యాక్షన్ థ్రిల్లర్ ఎంటర్టయినర్ మూవీలో పవన్ సరసన శ్రీలీల, రాశీ ఖన్నా కథానాయికలుగా నటించారు.

# పూర్తిగా అమ్మాయిలా మారిపోయిన మాజీ క్రికెటర్ తనయుడు

భారత మాజీ క్రికెటర్ సంజయ్ బంగర్ కుమారుడు ఆర్యన్ బంగర్ వార్తల్లో నిలిచారు. గత కొంతకాలంగా లింగ మార్పిడి ప్రక్రియలో ఉన్న ఆయన, తాజాగా థాయిలాండ్‌లో శస్త్రచికిత్స చేయించుకుని పూర్తిస్థాయిలో అమ్మాయిగా మారారు. తన పేరును అనయా బంగర్‌గా మార్చుకున్న ఈమె, తన కొత్త జీవితానికి సంబంధించిన విశేషాలను సోషల్ మీడియాలో పంచుకోవడంతో అవి కాస్తా వైరల్ అయ్యాయి. తన మనసు చెప్పిన మాట విని, ఇష్టమైన రీతిలో జీవించేందుకు ఆమె తీసుకున్న నిర్ణయం ఇప్పుడు చర్చనీయాంశమైంది. ఆ వివరాలు చూద్దాం . సంజయ్ బంగర్ కుమారుడు ఆర్యన్ గతంలోనే హార్మోన్ రీప్లేస్‌మెంట్ థెరపీ ప్రారంభించిన విషయం మనందరికీ తెలిసిందే. అయితే తాజాగా థాయిలాండ్‌లో 'వాజినోప్లాస్టీ' అనే శస్త్రచికిత్స చేయించుకోవడంతో ఈ మార్పు పూర్తి అయ్యింది. ఇక ఇప్పుడు ఆయనను అందరూ అనయా బంగర్ అని పిలుస్తున్నారు. ఇంగ్లాండ్‌లో ఈ ప్రక్రియ పూర్తి చేసుకున్న తర్వాత మొదటిసారి భారత్‌కు రావడంతో సోషల్ మీడియాలో ఈ విషయం హాట్ టాపిక్‌గా మారింది. తన గుర్తింపును మార్చుకోవడం కోసం ఆమె పడిన కష్టం, ఎదుర్కొన్న సవాళ్లను వివరిస్తూ చేసిన వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. లింగ మార్పిడికి ముందు అనయా ఒక ప్రతిభావంతుడైన క్రికెటర్. ఆర్యన్ బంగర్‌గా ఉన్న సమయంలో ఇంగ్లీష్ కౌంటీ క్లబ్ తరపున క్రికెట్ ఆడటమే కాకుండా, ప్రస్తుతం భారత స్టార్ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌తో కలిసి అండర్-16 స్థాయిలో కూడా ఆడటం విశేషం. క్రికెట్ నేపథ్యం ఉన్న కుటుంబం నుండి వచ్చినా, తన వ్యక్తిగత ఇష్టాలను గౌరవిస్తూ ఈ నిర్ణయం తీసుకోవడం విశేషం. ప్రస్తుతం మాంచెస్టర్‌లో నివసిస్తున్న అనయా, తన ట్రాన్స్‌ఫార్మేషన్ జర్నీని చాలా పారదర్శకంగా పంచుకుంటున్నారు. క్రికెట్ కెరీర్‌ను వదిలి తన మనసుకు నచ్చిన కొత్త జీవితాన్ని ఎంచుకోవడం ఆమె ధైర్యానికి నిదర్శనం.



# 'సూపర్ వెల్లి'... కొత్త జానర్ ట్రై చేస్తున్న ఆదా శర్మ

'ది కేరళ స్టోరీ' చిత్రంతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న నటి అదా శర్మ, ఇప్పుడు ఓ సూపర్ ఉమన్ గా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ కొత్త చిత్రానికి 'సూపర్ వెల్లి' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ సినిమాకు రాజేష్ బచ్చాని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో అదా శర్మ పాత్ర చాలా భిన్నంగా ఉండనుంది. ప్రపంచాన్ని కాపాడే సూపర్ హీరోలా కాకుండా, తన శక్తులతో ప్రపంచాన్ని నాశనం చేయాలనుకునే సోమరి, గందరగోళ స్వభావం ఉన్న పాత్రలో ఆమె కనిపించనున్నారు. ఇటీవలే విడుదలైన టీజర్‌లో కూడా, ప్రపంచాన్ని రక్షించడం కంటే నిద్రపోవడానికే ఇష్టపడే పాత్రగా ఆమెను చూపించారు. దర్శకుడు రాజేష్ బచ్చాని మాట్లాడుతూ.. "కమాండో సినిమాలో అదా చేసిన భావనా రెడ్డి పాత్ర నాకు గుర్తుంది. ఆమెలోని సహజమైన ప్రతిభ, చురుకుదనం, హాస్యం చూశాక మా 'సూపర్ వెల్లి' పాత్రకు ఆమే సరైన ఎంపిక అనిపించింది. మూడేళ్లుగా ఈ స్క్రిప్ట్‌పై పనిచేస్తున్నాను. ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తాం" అని తెలిపారు.





# థాయ్‌లాండ్‌లో రాయ్ లక్ష్మీ

దక్షిణాది చిత్ర పరిశ్రమలో తన గ్లామర్‌తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి రాయ్ లక్ష్మీ ప్రస్తుతం సినిమాల కంటే తన అల్ట్రా లగ్జరీ లైఫ్ స్టైల్‌తోనే ఎక్కువగా వార్తల్లో నిలుస్తోంది. సోషల్ మీడియాలో నిరంతరం యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ తాజాగా థాయ్‌లాండ్ పర్యటనలో ఉన్నట్లు సమాచారం. అక్కడ పచ్చని ప్రకృతి ఒడిలో, ఎగ్జోటిక్ లొకేషన్లలో విహరిస్తూ ఫుల్ చిల్ అవుతోంది. ఈ విహారయాత్రకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. తాజా ఇన్‌స్టాగ్రామ్ పోస్టలలో రాయ్ లక్ష్మీ ఒక ప్రత్యేకమైన వాహనాన్ని నడుపుతూ కనిపిస్తోంది. దీనిని ఆల్ టెర్రైన్ వెహికల్ లేదా ఏటీవీ అని పిలుస్తారు. పచ్చని అడవులు, ఇరుకు సందులు, కొండ ప్రాంతాల్లో ప్రయాణించడానికి ఈ వాహనం ఎంతో అనువైనది. నాట్ లాస్ట్, జస్ట్ ఎక్స్ ప్లోరింగ్.. బార్న్ ఫర్ ది వైలడ్ అంటూ క్యాప్షన్లు ఇస్తూ ఈ సాహసోపేతమైన రైడ్‌ను లక్ష్మీ రాయ్ తెగ ఎంజాయ్ చేస్తోంది. చిట్టి పొట్టి డెనిమ్ షార్ట్స్ , బ్లాక్ ఇన్నర్ ధరించి తన బోల్డ్ లుక్స్‌తో కుర్రకారు గుండెల్లో గుబులు రేపుతోంది. అయితే, గత ఐదారేళ్లుగా రాయ్ లక్ష్మీకి చెప్పుకోదగ్గ సినిమాలు లేదా వెబ్ సిరీస్‌లు లేకపోయినా, తను లీడ్ చేస్తున్న లగ్జరీ జీవితం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఖరీదైన విదేశీ యాత్రలు, అల్ట్రా మోడ్రన్ దుస్తులు, విలాసవంతమైన జీవనశైలికి ఆమెకు అంత డబ్బు ఎక్కడి నుంచి వస్తోందని నెటిజన్లు ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. కేవలం సినిమాలు మాత్రమే కాకుండా.. పలు బ్రాండ్ ఎండార్స్‌మెంట్లు.. కమర్షియల్ ఈవెంట్స్.. సోషల్ మీడియా ప్రమోషన్ల ద్వారా బాగానే ఆర్జిస్తోందని అంచనా వేస్తున్నారు.

# మున్సిపల్ కార్మికుల ఆరోగ్యమే మా ప్రాధాన్యత



## మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి

## హుస్నాబాద్‌లో పారిశుద్ధ్య సిబ్బందికి పీపీఈ కిట్ల పంపిణీ, వైద్య పరీక్షలు

హుస్నాబాద్,జనత న్యూస్:హుస్నాబాద్ మున్సిపల్ కార్మికుల రక్షణ, ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి పేర్కొన్నారు. 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా ఆదివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ టి. మల్లికార్జున్ ఆదేశాల మేరకు శానిటేషన్ సిబ్బందికి రక్షణ కవచాలను (పీపీఈ కిట్లు) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ.. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర వెలకట్టలేనిదని, వారి క్షేమం కోసమే అత్యాధునిక పీపీఈ కిట్లు అందజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్ ఆధ్వర్యంలో కార్మికులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. వృత్తిరీత్యా ఎదురయ్యే ఆరోగ్య సమస్యలపై వారికి అవగాహన కల్పించి, పలువురికి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బుర్గు లత, కొండ రజిత, పిల్లి తిరుపతి, బొలిశెట్టి రాజు, సావుల మంజుల, పూదరి వరప్రసాద్, గాదెపాక రవీందర్, వాలా సుప్రజ, బత్తుల స్వరూప, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాలఎల్లం, ఎంపిహెచ్ఈఓ డి సాంబయ్య, మెప్మా పిహెచ్ఎన్ బి సౌందర్య, రిసోర్స్ పర్సన్లు, మున్సిపల్ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో అంతర్రాష్ట్ర కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలు

కరీంనగర్: స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో తెలంగాణ అంతర్రాష్ట్ర కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఒడితల ప్రణవ్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి, కరాటే ఇన్‌స్పెక్టర్ వసంత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒడితల ప్రణవ్ బాబు మాట్లాడుతూ కరాటే ఆత్మరక్షణకు ఎంతో ఉపయోగపడే క్రీడ అని, ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంపొందించుకొని వాటిలో పాల్గొనాలని సూచించారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ వెలుగులోకి వచ్చి విజయం సాధించేందుకు అవకాశం లభిస్తుందని అన్నారు. జపాన్, చైనా వంటి దేశాల్లో కరాటే క్రీడకు ప్రత్యేక ప్రాధాన్యం ఉందని తెలిపారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికతో విద్యా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. చదువుతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యం ఇస్తూ విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఈ పోటీలకు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి సుమారు 450 మంది క్రీడాకారులు పాల్గొని వివిధ విభాగాల్లో తమ ప్రతిభను ప్రదర్శించారు. విజేతలకు బంగారు, రజత, కాంస్య పతకాలు ప్రదానం చేశారు.



పోటీలకు హాజరైన క్రీడాకారులకు అల్ఫోర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో భోజన, వసతి ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కోచ్‌లు, మేనేజర్లు, న్యాయనిర్ణేతలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సామేల్ వ్యాఖ్యలను ఖండించిన బీజేపీ దళిత మోర్చా

కరీంనగర్: ఎమ్మెల్యే సామేల్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు, కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్ తీవ్రంగా స్పందించారు. ఆదివారం కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా కవ్వంపల్లి సత్యనారాయణ నియమితులైన సందర్భంగా నిర్వహించిన సభలో వేద పండితులు ఆశీర్వచనం ఇస్తుండగా ఎమ్మెల్యే సామేల్ అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. ఆ వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాల్సిన పరిస్థితిలో కూడా కాంగ్రెస్ నేతలు స్పందించకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ఎమ్మెల్యే సామేల్ వ్యాఖ్యలను ఖండించాల్సిన కవ్వంపల్లి సత్యనారాయణ వాటిని సమర్థించేలా మాట్లాడుతున్నారని



సోమిడి వేణు ప్రసాద్ విమర్శించారు. బీజేపీపై అనవసర ఆరోపణలు చేయడం సరికాదన్నారు. దళితులకు సముచిత గౌరవం ఇచ్చిన చరిత్ర బీజేపీదేనని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌కు గౌరవం ఇచ్చిన పార్టీ కూడా బీజేపీయేనని తెలిపారు. కులాలు, మతాల మధ్య విభేదాలు సృష్టించడం కాంగ్రెస్ పార్టీ రాజకీయ శైలిగా మారిందని ఆయన ఆరోపించారు. సనాతన ధర్మాన్ని, వేద పండితులను కించపరిచే వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని పేర్కొన్నారు. ఎమ్మెల్యే సామేల్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకులు స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పొన్నం మండన్న, మాసం గణేష్, మ్యాకల వెంకటేష్, జాడి బాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ కార్మికులను సన్మానించిన పాలకవర్గం





జనత న్యూస్ బెజ్జంకి : మండలంలోని లక్ష్మీపూర్, కళ్ళపెల్లి , బెజ్జంకి గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆయా గ్రామాల గ్రామపంచాయతీ సిబ్బందిని మరియు పారిశుద్ధ కార్మికులను ఆదివారం ఆయా గ్రామాల సర్పంచులు ముక్కిస కవిత రత్నాకర్ రెడ్డి, బిగుల్ల మోహన్, బొల్లం శ్రీధర్ పెద్దన్న, పాలకవర్గం సభ్యులతో కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించి, వారికి నిత్యవసర వస్తువులు సబ్బులు, నూనె మొదలగు వస్తువులతో పాటు, విధి నిర్వహణకు అవసరమైన షూ లు, గ్లవ్స్, మాస్క్ లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఉపసర్పంచ్ లు , గంగాధర హరీష్, బుర్ర శేషి వినీత్ గౌడ్, దుంబాల మహేష్, ఏఎంసి వైస్ చైర్మన్ చిలివేరు శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# హ్యాపీ సండే కార్యక్రమంలో విద్యార్థులకు ప్రోత్సాహం




కరీంనగర్: విద్యార్థుల మానసిక, శారీరక ఎదుగుదల సమానంగా ఉండాలని నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా ఆదివారం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మల్టీ పర్పస్ గ్రౌండ్‌లో "హ్యాపీ సండే" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీఎంఏ అధికారి షాహిద్ మసూద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పారిశుధ్య విభాగం ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థుల కోసం యోగా, జుంబా డ్యాన్స్ కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. సుమారు వంద మంది విద్యార్థులు స్వచ్ భారత్ అంశంపై చిత్రాలు గీసి తమ ప్రతిభను ప్రదర్శించారు. అనంతరం పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా ముందుండాలని పిలుపునిచ్చారు. మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం కోసం క్రీడలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. విద్యార్థులు చిత్రలేఖన పోటీల్లో చూపిన ప్రతిభ ప్రశంసనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ దిలీప్ కుమార్, ఎంహెచ్ఓ సుమన్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ స్వామి, రమేష్, పారిశుధ్య విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉగాది క్యాలెండర్ ఆవిష్కరణ



కరీంనగర్: తెలుగు నూతన సంవత్సరం ఉగాది సందర్భంగా రూపొందించిన 2026 ఉగాది క్యాలెండర్‌ను ఆదివారం కరీంనగర్‌లో మేయర్ కొలగాని శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కరీంనగర్ విభాగ్ ప్రముఖ్ ఇప్ప లచ్చన్న మాట్లాడుతూ సనాతన ధర్మంలో ఉగాది పండుగకు ప్రత్యేక ప్రాధాన్యం ఉందన్నారు. ఆంగ్ల సంవత్సరం జనవరి నుంచి ప్రారంభమైనప్పటికీ, తెలుగు సంప్రదాయంలో ఉగాది నుంచే నూతన సంవత్సర కార్యక్రమాలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ క్యాలెండర్‌ను మేయర్ కొలగాని శ్రీనివాస్ చేతుల మీదుగా ఆవిష్కరించడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బండ రమణారెడ్డి, జిల్లా ధర్మవరం నిధి ప్రముఖ్ లంబు సుధాకర్ రెడ్డి, అడ్వకేట్ కే. ప్రభాకర్, ఫుల్ టైమర్ శంకర్, నరసయ్య, లక్ష్మీరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల చావుకు రేవంతే బాధ్యుడు

**రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ రాక ఇప్పటికే 60 మంది వరకు చనిపోయిండ్రు**

**ఇంకెంతమంది చనిపోతే ఈ కాంగ్రెస్ సర్కార్ మేల్కొంటుంది?**

**బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఫైర్**

**సిద్దిపేట పట్టణంలో రిటైర్డ్ ఎంప్లాయీస్ దీక్షకు సంఘీభావం**

**సిద్దిపేట :** పెన్షన్ బెనిఫిట్స్ రాక రిటైర్డ్ ఉద్యోగుల ప్రాణాలు పోతున్నా రేవంత్‌రెడ్డి సర్కార్ పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ శాసనపక్ష ఉపనేత, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఇప్పటికే 60 మంది చనిపోయారని, వారి చావులకే సీఎం రేవంత్‌రెడ్డే బాధ్యుడని అన్నారు. ఇంకెంతమంది చనిపోతే ముఖ్యమంత్రి స్పందిస్తారని ప్రశ్నించారు. బెనిఫిట్స్, బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ రిటైర్డ్ ఉద్యోగ, ఉపాధ్యాయులు సిద్దిపేటలోని అంబేదర్ చౌరస్తాలో చేపట్టిన నిరహార దీక్షా శిబిరాన్ని ఆదివారం ఆయన సందర్శించి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. 35 ఏండ్లు కష్టపడి పనిచేసిన రిటైర్డ్ ఉద్యోగులను రేవంత్‌రెడ్డి సర్కార్ రోడ్డుమీదకు తెచ్చిందని మండిపడ్డారు. పెండింగ్ డీఏలు ఇస్తామని ఎన్నికల ముందు హామీలు ఇచ్చిన రేవంత్‌రెడ్డి అధికారంలోకి రాగానే మాట తప్పారని విమర్శించారు. ఉద్యోగులు దాచుకున్న డబ్బులు ఇవ్వడానికి మనసు రావడం లేదని ధ్వజమెత్తారు. రూ.10 వేల కోట్ల బకాయిలు ఇవ్వాలని రిటైర్డ్ ఉద్యోగులు అడిగితే.. 'నన్ను కోసుకొని తిన్నా డబ్బులు లేవు' అన్న రేవంత్‌రెడ్డికి రూ.96 వేల కోట్ల పనులకు టెండర్లు పిలిచి, మూసీ అభివృద్ధి కోసం 10వేల ఇండ్లు కూల్చడానికి సిద్ధం అయ్యాడని దుయ్యబట్టారు. బడా కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లిస్తూ, ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలకు డబ్బులు ఇస్తారు కానీ ఉద్యోగులకు ఇవ్వడం చేతకావడం లేదని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి కమీషన్ ఇచ్చే వారికే డబ్బులు ఇస్తారని, కమీషన్ ఇవ్వరని ఉద్యోగులకు డబ్బులు ఇవ్వడం లేదని విమర్శించారు. కేసీఆర్ హయాంలో రిటైర్డ్ ఉద్యోగులకు నెలలోపే బెనిఫిట్స్ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. 92వేల మంది ఉద్యోగులు కేసీఆర్ హయాంలో రిటైర్డ్ అయితే వెంటనే డబ్బులు చెల్లించినట్టు చెప్పారు. ఉద్యోగుల గొంతుకగా అసెంబ్లీలో పోరాటం చేసి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రూ.లక్షా యాభై ఐదు వేల కోట్ల అప్పులు తెచ్చిందని అన్నారు. రూ. 3 లక్షల కోట్ల బడ్జెట్ పెడుతున్నారని, అందులో రూ.పదివేల కోట్లు రిటైర్డ్ ఉద్యోగుల కోసం కేటాయించాలని డిమాండ్ చేశారు.

**అంగన్‌వాడీలను నిర్వీర్యం చేస్తున్న సర్కార్**

కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్‌వాడీలను నిర్వీర్యం చేస్తున్నదని హరీశ్‌రావు విమర్శించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ప్రతినిధులు హరీశ్‌రావును కలిసి తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు కోసం అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు చేస్తున్న పోరాటానికి బీఆర్ఎస్ మద్దతు ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను తుంగలో తొకిందని విమర్శించారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా అంగన్‌వాడీ టీచర్లకు రూ. 18 వేల కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ టీచర్లను ప్రీప్రైమరీ టీచర్లుగా గుర్తించి, ప్రీప్రైమరీ విద్యను అంగన్‌వాడీ కేంద్రాల ద్వారానే నిర్వహించేలా చూడాలని కోరారు. అసలు ప్రభుత్వ సూళ్లలో పెడుతున్న ప్రీ-ప్రైమరీకి, అంగన్‌వాడీలకు తేడా ఏమిటో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. హెల్పర్ స్థాయి నుంచి ప్రమోషన్ పొందిన వారికి టీచర్‌గా పూర్తి జీతం ఇవ్వాలని, ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని సూచించారు.

# బడ్జెట్‌లో బీసీలకు లక్ష కోట్లు కేటాయించాలి

**జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో బీసీ కోటా అమలుచేయాలి**

**లేదంటే బీసీలంతా ఏకమై రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధిచెప్పాలి**

**బీసీ సంఘాల సమావేశంలో వక్తలు**



**ఖైరతాబాద్ :** బీసీలకు లక్ష కోట్ల బడ్జెట్ కేటాయించాలని, వచ్చే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో 42 శాతం బీసీ కోటాను అమలు చేయాలని, లేదంటే బీసీలంతా ఏకమై ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తాయని బీసీ నేతలు స్పష్టంచేశారు. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం లక్డీకాపూల్‌లోని హెటల్ సెంట్రల్ కోర్టులో బీసీ సంఘాలు, బీసీ ప్రజాప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ వీ శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఎన్నికల సమయంలో మాట మార్చి బీసీలను మోసగించిందని విమర్శించారు. తాము అధికారంలోకి వస్తే బీసీలకు లక్ష కోట్ల బడ్జెట్ కేటాయిస్తామన్నారని, కానీ కేవలం రూ.3వేల కోట్లకే సరిపెట్టిందని ధ్వజమెత్తారు. రిజర్వేషన్ల విషయంలో బీసీలకు మొదటి నుంచి అన్యాయమే జరుగుతున్నదని శాసనమండలి సభాపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి విమర్శించారు. అధికారంలోకి వచ్చిన రెండున్నరేండ్లలో కాంగ్రెస్.. బీసీలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని సక్రమంగా అమలు చేయలేదని ఆరోపించారు. బీసీలు అడుక్కోవడం మాని సంఘటితంగా పోరాడి తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డికి బీసీలపై ఉన్న వ్యతిరేకత తన పాలనలోనే స్పష్టమైందని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మాదిరిగానే పరిషత్ ఎన్నికల్లో మరోసారి మోసగిస్తూ ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామని, పోరాడి రిజర్వేషన్ల హక్కులను సాధించుకుంటామని తేల్చిచెప్పారు. అనంతరం బీసీలకు లక్ష కోట్ల బడ్జెట్ కేటాయించాలని, బీసీ సబ్‌ప్లాన్ అమలు చేయాలని, విద్య, ఉద్యోగ, కాంట్రాక్టు రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని, బీసీ అత్యాచార నిరోధక చట్టాన్ని వెంటనే ప్రవేశపెట్టాలని కోరుతూ ప్రవేశపెట్టిన తీర్మానాలను ఆమోదించారు. సమావేశంలో ఎంపీ ఈటల రాజేందర్, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, బీసీ సంక్షేమ సంఘం కోఆర్డినేటర్ గుజ్జ కృష్ణ, శ్రీనివాస్‌యాదవ్, రామకృష్ణ, నందగోపాల్, వంశీ, ఉషా, సమ్మయ్య పాల్గొన్నారు.

# ఆపరేషన్ క్రాక్‌డౌన్‌లో సైబర్ నేర ముఠా గుట్టురట్టు

**12 మంది నిందితుల అరెస్ట్**




కరీంనగర్, మార్చి 15: జిల్లాలో పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు పోలీసులు చేపట్టిన "ఆపరేషన్ క్రాక్‌డౌన్"లో భాగంగా ఒక వ్యవస్థీకృత సైబర్ నేర ముఠాను కరీంనగర్ పోలీసులు పట్టుకున్నారు. సైబర్ మోసాలకు ఉపయోగించే "మ్యూల్ బ్యాంక్ ఖాతాలు" సృష్టించి సరఫరా చేస్తున్న ప్రధాన సూత్రధారితో సహా మొత్తం 12 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. కరీంనగర్-II టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసు (Cr.No.84/2026, U/s 112, 318(4) BNS, Sec 66-D IT Act) దర్యాప్తులో ఈ ముఠా కార్యకలాపాలు వెలుగులోకి వచ్చాయని పోలీసులు తెలిపారు. నిందితులు అమాయకుల పేరుతో లేదా స్వయంగా వివిధ బ్యాంకుల్లో సేవింగ్స్, కరెంట్ ఖాతాలు తెరిచి వాటికి సంబంధించిన పాస్‌బుక్స్, ఏటీఎం కార్డులు, సిమ్ కార్డులను పైస్థాయి సైబర్ నేరగాళ్లకు విక్రయించేవారని వెల్లడించారు. ఈ ఖాతాల ద్వారా సైబర్ మోసాలకు గురైన బాధితుల డబ్బును మార్పిడి చేసి ఉపసంహరించుకునే విధంగా వ్యవహరించినట్లు గుర్తించారు. సుదీర్ఘ దర్యాప్తు అనంతరం ప్రధాన నిర్వాహకుడు ముదుగుంటి రాజేశ్వర్ రెడ్డి సహా మరో 11 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరు కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని పలు కేసుల్లో కూడా ప్రమేయం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితుల వద్ద నుంచి కీలక పత్రాలు, బ్యాంక్ కిట్లు మరియు ఇతర సాక్ష్యాలను స్వాధీనం చేసుకుని కోర్టులో హాజరుపరిచినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసుపై మరింత దర్యాప్తు కొనసాగుతోంది. ఈ అంతర్రాష్ట్ర సైబర్ ముఠాను పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన కరీంనగర్ టౌన్ ఏసీపీ వెంకటస్వామి, టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ సృజన్ రెడ్డి, ఎస్సైలు శ్రీనాథ్, పోచయ్య, సైబర్ క్రైమ్ ఎస్సై అనిల్, పోలీసు సిబ్బందిని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అభినందించారు.

**ప్రజలకు సూచన:**

తెలియని వ్యక్తులకు తమ బ్యాంక్ ఖాతాలు ఇవ్వడం, ఇతరుల కోసం ఖాతాలు తెరవడం లేదా ఏటీఎం కార్డులు, సిమ్ కార్డులు అప్పగించడం చట్టరీత్యా నేరమని పోలీసులు హెచ్చరించారు. ఇటువంటి చర్యల వల్ల సైబర్ నేరాలలో భాగస్వాములు అయ్యే ప్రమాదం ఉందని తెలిపారు.

# కాకతీయ విశ్వవిద్యాలయం మాజీ వీసీ ప్రొఫెసర్ ఎన్. లింగమూర్తి మృతి విద్యారంగానికి తీరని లోటు



కరీంనగర్, మార్చి 15: ప్రముఖ ఆర్థికవేత్త, కాకతీయ విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ప్రొఫెసర్ ఎన్. లింగమూర్తి మృతి విద్యారంగానికి, ఆర్థిక శాస్త్రానికి తీరని లోటని తెలంగాణ ఎకనామిక్స్ ఫోరం అధ్యక్షుడు నేదునూరి కనకయ్య తెలిపారు. అనారోగ్య కారణాలతో శనివారం వరంగల్‌లో ప్రొఫెసర్ లింగమూర్తి మరణించగా, ఆయనకు సంతాపంగా నిర్వహించిన సమావేశంలో నేదునూరి కనకయ్య మాట్లాడారు. కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతిగా పనిచేసిన సమయంలో నూతన కోర్సులను ప్రవేశపెట్టి యూనివర్సిటీ విద్యను గ్రామీణ పేద, బడుగు బలహీన వర్గాల వారికి అందుబాటులోకి తీసుకురావడానికి లింగమూర్తి చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. ఆయన మరణం ఉన్నత విద్యారంగానికి తీరని లోటని, ఆయన ఆశయాల సాధన కోసం కృషి చేయడమే నిజమైన నివాళి అవుతుందని అన్నారు. దూరవిద్యా విస్తరణకు కృషి చేసి గ్రామీణ ప్రాంతాలకు విద్యను చేరువ చేసిన ప్రగతిశీల విద్యావేత్తగా లింగమూర్తిని అభివర్ణించారు. ఫోరం సలహాదారు డాక్టర్ కే. మురళి మాట్లాడుతూ ప్రొఫెసర్ లింగమూర్తి లేబర్ ఎకనామిక్స్‌లో ప్రతిభ కలిగిన ఆర్థిక శాస్త్ర అధ్యాపకుడిగా గుర్తింపు పొందారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల శ్రామిక విధానాల రూపకల్పనలో కూడా ఆయన కీలక పాత్ర పోషించారని చెప్పారు. ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సీహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ యూనివర్సిటీ విద్యాభివృద్ధికి లింగమూర్తి చేసిన సేవలను స్మరించుకుంటూ సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. విద్యారంగానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, యువ ఆర్థికవేత్తలకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ మనోహరచారి, డాక్టర్ టి.వి. స్వామి, పరుశరాం రెడ్డి, వీరాస్వామి, బైరీ సుధాకర్, తిరుమల్ తదితరులు పాల్గొని ప్రొఫెసర్ లింగమూర్తికి శ్రద్ధాంజలి ఘటించారు.

# ఎస్సీ-ఎస్టీ సంక్షేమానికి ప్రత్యేక దృష్టి సారించాలి: బక్కి వెంకటయ్య



కరీంనగర్: ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పనిచేయాలని రాష్ట్ర ఎస్సీ--ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సూచించారు. ఆదివారం ప్రైవేట్ కార్యక్రమం కోసం కరీంనగర్‌కు వచ్చిన ఆయనకు నగరంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద అధికారులు ఘన స్వాగతం పలికారు. ఇన్‌చార్జి ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తిరుపతిరావు, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి విజయపాల్ రెడ్డి, ఇన్‌చార్జి జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దివాకర్ రావు తదితరులు బొకేలు అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా బక్కి వెంకటయ్య జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ వర్గాల అభివృద్ధికి మరింత చొరవ తీసుకుని ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. అధికారులు బాధ్యతాయుతంగా పనిచేస్తూ పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు.

# 54వ డివిజన్‌లో ఘనంగా పోచమ్మ బోనాల వేడుకలు



కరీంనగర్: కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 54వ డివిజన్‌లో పోచమ్మ బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్‌కు చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. బోనాల కార్యక్రమాన్ని డివిజన్ ప్రముఖులు సుంచు శ్రీనివాస్ (డిష్), సుంచు అనిల్, జెల్లీ కోటేష్, సుంచు అరవింద్, సుంచు మల్లయ్య, సుంచు విద్యాసాగర్, వడ్లూరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 54వ డివిజన్ కార్పొరేటర్ గొట్టిముక్కుల ఉమారాణి--వెంకటరమణ, కార్పొరేటర్ కల్లేపల్లి శారద, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే డివిజన్ ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో అమ్మవారిని ప్రార్థించారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com